ఆంధ్రజ్యోతి

20

రంగారెడ్డి

ఆదివారం 20 ఆగస్టు 2017







నిధులపై లొల్లి

- సీనరేజ్, టీడీ నిధులు వెంటనే చెల్లించాలని ప్రతిపక్ష సభ్యుల భైఠాయింపు
- ప్లకార్డులు అందించిన అధికార పార్టీ సభ్యులు
- గ్రామాల్లో తిరగలేకపోతున్నామని సభ్యుల ఆందోళన
- ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు
- సమావేశం బహిష్కరణ
- పోలీసుల రంగ ప్రవేశం..
- వచ్చే యేడు నుంచి రెండు పంటలకు రూ. 8 వేలు : మంత్రి మహేందర్‌రెడ్డి
- ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలి : జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి
- వికారాబాద్ సబ్‌కలెక్టర్‌పై సభ్యుల గుస్సా..
- వాడీవేడిగా జడ్పీ సమావేశం

వార్త 7లో...



సమావేశ మందిర ఆవరణలో నిరసన తెలుపుతున్న జడ్పీటీసీలు, ఎంపీటీసీలు

స్థానిక సంస్థలకు నిధుల విడుదలలో జాప్యంపై జడ్పీ సమావేశంలో ప్రతిపక్ష సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. నిధులు విడుదల చేయకపోవడంతో తాము గ్రామాల్లో తిరగలేకపోతున్నామని సమావేశం ఆరంభంలోనే సభ్యులు ఆందోళనకు దిగారు. కాగా ఇదే సమయంలో కొందరు అధికార పార్టీ సభ్యులు కూడా వీరికి మద్దతుగా ప్లకార్డులు అందించారు. స్థానిక సంస్థలకు ఇవ్వాల్సిన నిధులను ప్రభుత్వం తమ ఖాతాలో వేసుకుంటోందని, దీంతో అవి నిర్వీర్యం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సభలో తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపుదామని, సీఎంను కలిసి నిధుల మంజూరుకు కృషి చేస్తామని ఆందోళన విరమించాలని మంత్రి మహేందర్‌రెడ్డి కోరారు. అయినా.. సభ్యులు సమావేశాన్ని బహిష్కరిస్తున్నామంటూ ప్లకార్డులతో జడ్పీ కార్యాలయ ఆవరణలోకి ర్యాలీగా వెళ్లి ఆందోళన వ్యక్తం చేశారు.

మరుగుదొడ్ల బిల్లులు ఏవీ?



మా నియోజక వర్గంలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్నారు. అధికారులు బిల్లులు ఇవ్వటంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వెంటనే బిల్లులు చెల్లించాలి. నవాబుపేట, మొయినాబాద్, శంకర్‌పల్లి మండలాల్లో చాలా వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. - కాలె యాదయ్య, ఎమ్మెల్యే

ఎప్పుడు కూలుతుందో తెలియదు..



శంషాబాద్‌లో పోస్టుమార్టం గది శిథిలావస్థలో ఉంది. ఎప్పుడు కూలుతుందో తెలియదు. నిధులు కూడా మంజూరు చేశాం. నిర్మాణంలో ఎందుకు జాప్యం చేస్తున్నారు. నార్సింగిలోని ఆసుపత్రిలో రాత్రి వేళ వైద్య సిబ్బంది ఉండటం లేదు. సిబ్బంది స్థానికంగా ఉండి మెరుగైన వైద్య సేవలందించాలి. - ప్రకాశ్‌గౌడ్, ఎమ్మెల్యే

నిధుల కొరత వాస్తవమే..



గ్రామాల్లో నిధుల కొరత ఉన్న విషయం వాస్తవమే. గత ప్రభుత్వం సీనరేజ్ నిధులు ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం సీనరేజ్ నిధులు ఇస్తానంటోంది. సంతోషం.. నిధులు వచ్చేంత వరకు ఓపిక పట్టండి. మంత్రి హామీ ఇచ్చారు కదా.. సభ్యులు ఆందోళన మానండి. - కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే

పోస్టుమార్టం కోసం చేవెళ్లకు..



గతంలో షాబాద్ ఆసుపత్రిలోనే పోస్టుమార్టంలు జరిగేవి. ఇటీవల రోడ్డు ప్రమాదాలు పెరిగాయి. పోస్టుమార్టం కోసం చేవెళ్ల ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండడంతో ఇబ్బందిగా ఉంది. షాబాద్‌లోనే నిర్వహించేలా చూడాలి. - పట్నం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ



మదన్‌పల్లిలో శనైశ్చరుడికి పూజలు నిర్వహిస్తున్న ఉత్తమ్, నంది ఎల్లయ్య, సబితారెడ్డి, మల్లు రవి

ఐటీఐఆర్‌ను నీరుగారుస్తోన్న సర్కార్

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ (ఐటీఐఆర్)ను ప్రభుత్వం అమలు జరపకుండా నీరుగారుస్తోందని పీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శంషాబాద్‌లో శనీశ్వరుడికి పూజలు నిర్వహించారు. పథకాల అమలులో టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ధ్వజమెత్తారు. 3

అంబరాన్నంటిన తీజ్

గిరిజన సంప్రదాయాలకు అద్దం పట్టేలా పండుగ

వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే తీగల 11





న్యూకాన్ ఏరోస్పేస్ సంస్థను ప్రారంభిస్తున్న మంత్రి కేటీఆర్

ఆదిభట్ల సిగలో మరో ఆణిముత్యం

- న్యూకాన్ ఏరోస్పేస్ ఏర్పాటుతో మరింత ఖ్యాతి
- అంతర్జాతీయ సంస్థల రాకతో ప్రపంచ పటంపై ఆదిభట్లకు చెరగని ముద్ర
- మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభం
- అంతరిక్ష, రక్షణ రంగ విడిభాగాల ఉత్పత్తి కేంద్రానికి ఆదిభట్లలో శ్రీకారం

11

ఆంధ్రజ్యోతి / ఇంటర్వ్యూ

డిజిటలైజేషన్ దిశగా
గ్రంథాలయాలు

● అందుబాటులో పోటీ పరీక్షల పుస్తకాలు
● గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి
● వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీనివాస్



వికారాబాద్: గ్రంథాలయాలను డిజిటలైజేషన్ చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. గ్రంథాలయాల్లోని పుస్తకాలను డిజిటలైజేషన్ చేసి పాఠకులు కోరిన పుస్తకాలను వెంటనే వారికి అందజేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. గ్రంథాలయాలను డిజిటలైజేషన్ చేయడంతో పాటు గ్రంథాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు, సిబ్బందికి కూడా కంప్యూటర్ శిక్షణ ఇప్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఉమ్మడి జిల్లాలోని గ్రంథాలయాల్లో 42 గ్రంథాలయాలకు స్వంత భవనాలు ఉండగా, 4 అద్దె భవనాలు, 6 అద్దెలేని భవనాల్లో గ్రంథాలయాలు కొనసాగుతున్నాయి. గ్రంథాలయాల్లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉన్నప్పటికీ అందుబాటులో ఉన్న వారితో గ్రంథాలయాలు కొనసాగేలా చర్యలు తీసుకుంటున్నాం. మొత్తం 88 ఉద్యోగాల్లో ప్రస్తుతం 57 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ఖాళీగా ఉన్న వాటిల్లో గ్రేడ్-2 గ్రంథ పాలకుల్లో 4 పోస్టులకు 4 ఖాళీగా ఉన్నాయి. 30 గ్రేడ్- 3 గ్రంథ పాలకుల పోస్టుల్లో ప్రస్తుతం 7గురు పనిచేస్తుండగా, మిగతా 23 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 30 వరకు జూనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్, వాచ్‌మెన్, అటెండర్ పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. గ్రంథాలయాలను పాఠకులకు అందుబాటులో ఉంచేందుకు రికార్డ్ అసిస్టెంట్లు, పార్ట్‌టైమ్ వర్కర్లు, వాచ్‌మెన్‌ల సేవలను వినియోగించుకుంటున్నాం. గ్రంథాలయాల్లో 15 మంది ఔట్ సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కేంద్ర గ్రంథాలయంతో పాటు 52 శాఖా గ్రంథాలయాలు, 12 గ్రామ గ్రంథాలయాలు, 166 పుస్తక నిక్షేప కేంద్రాలు, 2 ఎయిడెడ్ గ్రంథాలయాలు ఉండగా, ఇటీవల గ్రంథాలయాల విభజన చేపట్టారు. రంగారెడ్డి జిల్లాతో పాటు కొత్తగా ఏర్పాటైన మేడ్చల్‌లో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయాలు ఏర్పాటు చేశారు. అప్పట్లో వికారాబాద్ కేంద్రంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఏర్పాటు కావడంతో ఆ రెండు జిల్లాల్లో కొత్త గ్రంథాలయ సంస్థలు ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఉమ్మడి జిల్లాల్లో కలిపి మొత్తం 8,26,505 పుస్తకాలు ఉండగా, వాటిలో తెలుగు 6,75,012, ఇంగ్లిష్ 87,013, హిందీ 37,317, ఉర్దూ 25,158, సంస్కృతం 1,320 పుస్తకాలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లా పరిధిలోని గ్రంథాలయాల్లో 79,483 మంది సభ్యులుగా కొనసాగుతున్నారు. విజ్ఞానం పంచే జిల్లా గ్రంథాలయాలను పాఠకులు సద్వినియోగం చేసుకోవాలి. పాఠకుల కోసం గ్రంథాలయాల్లో వేలాది పుస్తకాలు అందుబాటులో ఉంచడం జరిగింది. తెలుగు, ఇంగ్లిష్, హిందీ, ఉర్దూ తదితర భాషల్లో పుస్తకాలు ఉన్నాయి. ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను గత ఏడాది రెండు లక్షలతో కొనుగోలు చేశాం. కొత్తగా కొనుగోలు చేసిన పోటీ పరీక్షల పుస్తకాల్లో చాలావరకు తెలంగాణకు సంబంధించినవే ఉన్నాయి. పోటీ పరీక్షలకు సంబంధించి నిరుద్యోగ యువత, విద్యార్థుల నుంచి ఆన్ డిమాండ్ పుస్తకాల వివరాలు సేకరిస్తున్నాం. త్వరలో వారు కోరుకుంటున్న కొత్త పుస్తకాల జాబితా రూపొందించి ప్రభుత్వానికి పంపిస్తాం. ఉన్నతాధికారుల నుంచి అనుమతి రాగానే కొత్త పోటీ పుస్తకాలు కొనుగోలు చేస్తాం.

ఆదర్శంగా నిలిచిన 'ఓం ప్రగతి మ్యాక్స్'

● ఆర్థిక అవసరాలకు అండ..
సామాజిక సేవల్లో ముందు

మహిళ

ఇబ్రహీంపట్నం: మహిళలు సంఘాలుగా ఏర్పడి పొదుపుతో పాటు రుణాలు పొందుతూ, వ్యవసాయంలో పెట్టుబడులు, వివిధ రకాల వ్యాపారాలు చేస్తూ ఆర్థికావసరాలు తీర్చుకుంటూ, తమదైన శైలిలో రాణించేందుకు కృషి చేస్తున్నారు. దీనికి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని 'ఓం ప్రగతి మ్యాక్స్' పరస్పర సహకార పొదుపు, పరపతి సంఘాల సమాఖ్యే నిదర్శనం. ఇది ఇబ్రహీంపట్నం కేంద్రంగా మంచాల, యాచారం, ఇబ్రహీంపట్నం, హయత్‌నగర్, కందుకూరు, మహేశ్వరం మండలాల్లో తన కార్యకలాపాలను నిర్వహిస్తోంది. మొత్తం 57 సంఘాలతో 16,151 మంది సభ్యులతో అతి పెద్ద సమాఖ్యగా ఇది ముందుకు పోతోంది. ఈ మ్యాక్స్‌లో మహిళా సంఘాలు 48 కాగా, మూడు పురుష సంఘాలు, సహవాసుల సంఘాలు ఆరున్నాయి. మొత్తం సంఘాల టర్నోవర్ సుమారు రూ.25 కోట్లు ఉంది. ఓం ప్రగతి ప్రధాన కార్యాలయం టర్నోవర్ 2.50 కోట్లుగా ఉంది. పై సంఘాలన్నీ ఓం ప్రగతి మ్యాక్స్ పరిధిలోనే పనిచేస్తాయి. ఒక్కో సంఘంలో 100 నుంచి 1400 మంది సభ్యులుండగా తీసుకున్న అప్పులను సకాలంలో చెల్లిస్తూ దీనిని విజయవంతంగా ముందుకు తీసుకుపోతున్నారంటే నిజంగా అతిశయోక్తే. ఈ రుణాలను వ్యవసాయంలో పెట్టుబడులు, పాడిగేదెలు, గొర్రెల కొనుగోళ్లు, ఇతర చిన్న చిన్న వ్యాపారాలైన కిరాణా, టెంట్‌హౌజ్, కూరగాయలు, పాల వ్యాపారం లాంటివి నిర్వహించడమే గాక పిల్లల ఉన్నత చదువులకోసం, ఆరోగ్య అవసరాలకు వినియోగించుకుంటున్నారు. ప్రతి నెలా సంఘాలు సమావేశమై ఆదాయ, వ్యయాలపై చర్చించి ప్రధాన కార్యాలయానికి నివేదిక పంపుతుంటారు. కాగా సంఘాల్లో సభ్యులు చేసే పొదుపుపై 6 శాతం వడ్డీ ఇస్తున్నారు. అప్పులపై 12 శాతం వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. ఒక్కో సభ్యురాలికి గరిష్టంగా రెండు లక్షల రూపాయల వరకు అప్పుగా ఇస్తున్నారు. ఐదేళ్ల అనతి కాలంలోనే దీనిని ఇంతగా అభివృద్ధి చేసుకున్నారంటే సంఘ సభ్యుల్లో ఉన్న పట్టుదలే కారణంగా చెప్పవచ్చు. ప్రతి సంఘం ఏడాదికోమారు వార్షిక సమావేశంలో నూతన పాలక వర్గాన్ని ఎన్నుకుంటుంది. సంఘాల నుంచి ఎన్నికైన పాలక వర్గ సభ్యుల్లోంచి ఓం ప్రగతి మ్యాక్స్ కార్యవర్గాన్ని ఎన్నుకుంటారు. మ్యాక్స్‌లో అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారితోపాటు 5 మంది కార్యవర్గ సభ్యులుంటారు. వీరుగాక మ్యాక్స్ సీఈవో, అక్కౌంటెంట్ సహా 13 మంది కార్యాలయ సిబ్బంది ఉన్నారు. ఇటీవలే ప్రదాన కార్యాలయం నూతన భవనం కూడా నిర్మించుకున్నారు.



సంఘ సమావేశంలో చర్చిస్తున్న సభ్యులు

సామాజిక కార్యక్రమాల్లో..

సంఘ సభ్యుల్లో ఎవరైనా అకాల మరణానికి గురైతే వారి కుటుంబానికి తక్షణ సాయంగా 5 వేల రూపాయల వరకు అందజేస్తారు. దీనిని విపత్తు సాయం అని చెప్తున్నారు. ఐదేళ్ల కాలంలో 150 మందికి 21 లక్షలు దీని కింద అందజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మహిళలకు క్రీడోత్సవాలు నిర్వహిస్తూ అంతా కలిసి ఆడి పాడుతారు. ఇది ఓరకంగా గ్రామీణ మహిళల్లో ఉన్న ఆత్మ న్యూనతా భావాన్ని పోగొట్టి చైతన్యవంతులను చేయడమేనని చెప్పవచ్చు. అంతేగాదు సంఘ సభ్యుల్లో ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై తమ వంతు బాధ్యతలు నిర్వర్తిస్తున్న వారూ ఉన్నారు.



ఇబ్రహీంపట్నంలోని ఓం ప్రగతి మ్యాక్స్ ప్రధాన కార్యాలయం

నమ్మకమే పెట్టుబడిగా..



గ్రామాల్లోనేగాక టౌన్‌లో కూడా ఇంతగా కార్యకలాపాలు కొనసాగిస్తున్నామంటే నమ్మకమనే చెప్పవచ్చు. ప్రతి సభ్యురాలు బాధ్యతతో ఉంటుంది. ఏదైనా అవసరం వచ్చిందంటే బయట ఎక్కడో అప్పుకు పోకుండా సంఘం ఉందిలే అనే భరోసా ఉంటుంది. ఎలాంటి పొరపొచ్చాలు లేకుండా ఐదేళ్ల కాలంలోనే ఇంతగా ఎదిగిందంటే గర్వంగా చెప్పుకుంటాం.

-టి.సంగీత, సీఈవో

కలిసి కట్టుగా సంఘాలు..



ఇది ఓరకంగా సంఘ సభ్యుల్లో ఐక్యతను పెంచడమే గాక ప్రతి సమావేశంలో పలు అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకుంటారు. కేవలం పొదుపు, అప్పుల వ్యవహారమనేకాదు. ఏదైనా ఆపద సమయంలో మేమున్నాం.. అనే దీమా కనిపిస్తుంది. ఎవరికి వారు వ్యాపారాలు కూడా చక్కగా చేసుకుంటున్నారు.

-డి.వెంకటేష్, అక్కౌంటెంట్

బయట అప్పులకు పోకుండా..



సంఘాలతోనే సభ్యులకు గౌరవం, నమ్మకం పెరిగాయి. స్కూళ్లు, కళాశాలలు తెరిచారంటే పిల్లలకు ఫీజులు, దుస్తులు ఇతరత్రా ఎట్లా అని దిగులుండేది. పంటలు సాగు చేసే సీజన్ వచ్చిందంటే పెట్టుబడులకోసం ఇబ్బందులు పడేవాళ్లం. ఇప్పుడు అలాకాదు సంఘం ఉందిలే అని నమ్మకం.

-ఇక్క శాంత, సంఘ సభ్యురాలు, గున్‌గల్

కోర్కెలు తీర్చే శ్రీరామభక్త హనుమంతుడు

ఆధ్యాత్మికం

శామీర్‌పేట రూరల్: భక్తుల కోర్కెలు తీరుస్తూ కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ హనుమాన్ ఆలయం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం పోతాయపల్లి గ్రామ సమీపంలో వెలసియున్నది. ఈ ఆలయాన్ని అతి పురాతనమైన పెద్ద మర్రి వృక్షం క్రింద నిర్మించారు. ఈ ఆలయం పక్కనే శ్రీరామభద్రక్షేత్రం నూతనంగా ప్రతిష్ఠించారు. అందుకే ఈ హనుమాన్ ఆలయానికి క్షేత్రపాలకుడుగా విరాజిల్లుతున్నాడు. ఈ ఆలయాన్ని ఎన్నో సంవత్సరాల కింద ప్రతిష్ఠించారు. శ్రీ శంకర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేడు (ఆదివారం) ఆలయ సేవకులు పండరి సంతోష్‌శర్మ ఆధ్వర్యంలో సంస్కృత సోదరులు శ్రీనాథ్‌శర్మ, మహదేవశర్మ, అష్టకాల అనంత క్రిష్ణశర్మ సహకారంతో పునః ప్రతిష్ఠ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనం, కలాన్యాసం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నదానం నిర్వహిస్తామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. ఈ ఆలయానికి హైదరాబాద్ నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేస్తుంటారు.



నూతనంగా ప్రతిష్ఠించనున్న హనుమాన్ ఆలయం

మండలానికో సర్వేయర్‌ను నియమించాలి

● అనంతరెడ్డి, అధ్యక్షుడు, టీఎన్‌జీవో, సర్వే అండ్ లాండ్ రికార్డ్స్, మేడ్చల్ జిల్లా

ఉద్యోగపర్వం



కీసర రూరల్ : ప్రతి మండలానికొక రెవెన్యూ సర్వేయర్‌ను నియమించాలి. రెండు మూడు మండలాలకు కలిపి ఒక సర్వేయర్ విధులు నిర్వహిస్తున్నారు. దీంతో సర్వేయర్‌పై పని భారం పెరుగుతుంది. ప్రజల నుంచి, అధికారుల నుంచి ఒత్తిడికి గురై అనారోగ్యానికి గురవుతున్నారు. ఏ మండలంలో పూర్తి స్థాయిలో విధులు నిర్వర్తించలేక పోతున్నాము. ప్రతి చిన్న పొరపాటుకు సర్వేయర్‌ను బాధ్యుడ్ని చేస్తుండటంతో విధి నిర్వహణలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల స్థాయిలో పనిచేసే వీఆర్వో, ఆర్ఐ, డిప్యూటీ తహసీల్దార్‌లకు 42 రోజుల పాటు సర్వేపై అవగాహన కల్పించిన అనంతరం నియామకాలు చేపట్టడం జరుగుతుంది. సర్వేకు సంబంధించిన అంశాలపై క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయకుండా రిపోర్టు చేయటంతో సర్వేయర్‌ను బాధ్యుడిని చేయండంతో ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడుతుంది. సమస్యల పరిష్కారానికి ఖాళీగా ఉన్న సర్వేయర్ల పోస్టులన్నీ భర్తీ చేయాలి. రెండు, మూడు మండలాల్లో విధులు నిర్వహిస్తున్న సర్వేయర్లకు అదనంగా రవాణా భత్యం చెల్లించాలి. సర్వేయర్‌ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి.

షాద్‌నగర్‌లో వరుణయాగం

షాద్‌నగర్ : వర్షాలను కురిపించి, పైర్లను పరిరక్షించాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లోని స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం వరుణయాగాన్ని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఆధ్వర్యంలో వేదపండితులు హోమాలను నిర్వహించి, వర్షాలు కురిపించాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా బక్కని నర్సింహులు మాట్లాడుతూ మనుషుల్లో వాక్కుశుద్ధి లేకపోవడం, వాతావరణంలో కాలుష్యం పెరగడం వర్షాభావ పరిస్థితులకు కారణమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు పరోపకార బుద్ధి, సామాజిక సేవాభావంతో జీవిస్తూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. యజ్ఞాలు, హోమాలు, యాగాలు చేస్తే వర్షాలు కురువడానికి అనుకూలమైన వాతావరణ నెలకొని, మానవాళికి మేలు జరుగుతుందని బక్కని నర్సింహులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో పరిగి వెంకటసాయిశ్వర్‌రెడ్డి, ఎన్నం గోపాల్‌రెడ్డి, చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, కుంచం సూర్యప్రకాష్, నర్సింహులుగుప్త, రాచమల్ల కృష్ణయ్య, యాదవచారిలు పాల్గొన్నారు.



వెంకటేశ్వరస్వామి ఆలయంలో యాగం చేస్తున్న వేద పండితులు

జిల్లా వ్యాప్తంగా వర్షాలు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి)

జిల్లా వ్యాప్తంగా మోస్తారు వర్షాలు కురుస్తున్నాయి. గడిచిన 24గంటలుగా ఆకాశం మేఘావృతమై చిరుజల్లులతోపాటు మోస్తారుగా వర్షాలు పడుతుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జూలై, ఆగస్టు మాసాల్లో వర్షపాతం తక్కువగా నమోదుకావడంతో పలుచోట్ల పంటలు ఎండు తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం వాతావరణం పూర్తిగా చల్లబడడంతో పాటు వర్షాలు కురుస్తుండడంతో రైతులకు ఉపశమనం కలిగింది. గడిచిన 24గంటలుగా కందుకూరులో 15మి.మీ, యాచారంలో 10మి.మీ, కొందుర్గులో 9మి.మీ వర్షపాతం నమోదైంది. మంచాలలో 8మి.మీ, తలకొండపల్లి, కేశంపేటలో 7.5మి.మీ, ఇబ్రహీంపట్నంలో 7మి.మీ, కడ్తాల్‌లో 6మి.మీ, శేరిలింగంపల్లిలో 6.మిమీ, మహేశ్వరంలో 5.5మి.మీ, నందిగామ, మంచాల, సరూర్‌నగర్, బాలాపూర్‌లలో 5మి.మీ చొప్పున వర్షపాతం నమోదైంది. శనివారం రాత్రి పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి.

ఐటీఐఆర్‌ను నీరుగారుస్తోన్న సర్కార్

పీసీసీ చీఫ్ ఉత్తంకుమార్‌రెడ్డి

శంషాబాద్ : ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్(ఐటీఐఆర్)ను తెలంగాణ ప్రభుత్వం అమలు జరుపకుండా నీరుగారుస్తోందని పీసీసీ చీఫ్ ఉత్తంకుమార్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రం శంషాబాద్‌లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం పలు పథకాలను పూర్తిగా నీరుగారుస్తోందని ధ్వజమెత్తారు. రాష్ట్రాభివృద్ధి కోసం గతంలో కాంగ్రెస్ హయాంలో ప్రవేశపెట్టిన ఐటీఐఆర్‌ను అమలుచేస్తామని అభివృద్ధికి ఎంతగానో ఉపకరిస్తుందని సీఎం కేసీఆర్ చేవెళ్ల బహిరంగ సభలో చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గత రెండేళ్లుగా బడ్జెట్ సమావేశాలకు ముందు గవర్నర్ ప్రసంగంలో ఐటీఐఆర్ కోసం పేర్కొన్నారన్నారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేస్తామని కేసీఆర్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందన్నారు. ఐటీఐఆర్‌ను ఎందుకు అమలుపర్చడం లేదో సీఎం వెంటనే జవాబు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. యువత ఉద్యోగాల కోసం ఎన్నో ఆశలు పెట్టుకున్నారని ఉద్యోగాలు రాక యువత ఎన్నోకష్టాలు ఎదుర్కొంటుందని అన్నారు. గోల్డ్‌స్టోన్ భూముల వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని బాధిత రైతులకు న్యాయం జరిగేవరకు తమ పార్టీ పోరు సాగిస్తుందన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి సబితారెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జి కార్తీక్‌రెడ్డి, క్యామ మల్లేష్, మల్లు రవి, శంషాబాద్ మాజీ ఎంపీపీ ఏనుగు మురళీధర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముద్దగౌని వేణుగౌడ్, డీసీఎంఎస్ చైర్మన్ శ్రవణ్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌లు పాల్గొన్నారు.

కేసీఆర్ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా పోరాడాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) :

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నియంతృత్వ పోకడలను నిరసిస్తూ ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం మఖ్దూంభవన్‌లో జరిగిన రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసగించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూని చేయబడిందని, పౌరహక్కులపై దాడులు జరుగుతున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ధర్నాచౌక్ ఎత్తేయడం, నేరేళ్లలో దళితులు, బడుగు, బలహీనవర్గాలపై పోలీసులు దాడులు, చిత్రహింసలకు గురిచేయడం అప్రజాస్వామికమని తెలిపారు. ఎన్నికలకు ముందు టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక వాటిని అమలుపర్చడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని, ధర్నాచౌక్‌ను కాపాడాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 21న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగు ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.బాలమల్లేష్, జిల్లా కార్యదర్శి పుస్తకాల నర్సింగ్‌రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగేష్‌గౌడ్, పాలమాకుల జంగయ్య, సయ్యద్ అఫ్సర్, శ్రీశైలంగౌడ్, ప్రభులింగం, ఓరుగంటి యాదయ్య, జంగయ్య, కె.రామస్వామి, యాదమ్మ పాల్గొన్నారు.

విమానంలో సాంకేతిక లోపం

- చెన్నై నుంచి ఢిల్లీ వెళ్లాల్సిన విమానం..
- శంషాబాద్ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండింగ్

శంషాబాద్ : చెన్నై నుంచి ఢిల్లీ వెళ్తున్న ఎయిర్ ఇండియా విమాన సర్వీసులో సాంకేతిక లోపం ఏర్పడింది. దీంతో ఆ విమానం శనివారం ఉదయం 11.30 గంటలకు అత్యవసరంగా శంషాబాద్ ఎయిర్‌పోర్టులో సురక్షితంగా ల్యాండ్ చేశారు. అయితే విమానంలో తలెత్తిన లోపాన్ని సరిచేశాక తిరిగి టేకాఫ్ చేసి ఢిల్లీకి తరలించారు. ఈ సంఘటన స్థానికంగా సంచలనం రేపింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఏఐ 430 ఎయిర్ ఇండియా విమానం చెన్నైలో షెడ్యూల్డ్ ప్రకారం ఢిల్లీకి బయలుదేరింది. కొద్దిదూరం నడిచాక ఇంజన్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో ఫైలెట్ అప్రమత్తమై దగ్గర్లో ఉన్న శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలోని ఏటీసీ టవర్‌కు సమాచారం అందించి ల్యాండ్ చేయడానికి అనుమతి ఇవ్వాలని కోరగా అనుమతి లభించింది. దీంతో ఆ విమానాన్ని సురక్షితంగా ఎయిర్‌పోర్టులో ల్యాండ్ చేశారు. అయితే విమానంలోని సాంకేతిక లోపం సరిచేశాక సాయంత్రం 4.30 గంటలకు తిరిగి టేకాఫ్‌చేసి ఢిల్లీకి పంపించారు. విమానంలోని ప్రయాణికులు కొన్ని గంటలపాటు ఇబ్బందులకు గురయ్యారు.

అంతర్జాతీయ సదస్సుకు ఎంపికైన మేకగూడ పీఈటీ

నందిగామ : ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించే అంతర్జాతీయ సదస్సుకు నందిగామ మండలం మేకగూడ ఉన్నత పాఠశాల పీఈటీ స్వాములు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం మురళీధర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

బైక్‌ను ఢీకొన్న లారీ

యువకుడి మృతి, మరొకరికి గాయాలు



చేవెళ్ల రూరల్ : ముందుగా వెళ్తున్న బైక్‌ను వెనుక నుంచి వస్తున్న లారీ ఢీకొనడంతో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. నల్గొండ జిల్లా మిరియాలగూడకు చెందిన పోగుల రవీందర్ వృత్తిరీత్యా హైదరాబాద్‌లోని మల్కాజిగిరిలో నివాసం ఉంటున్నారు. మెడికల్ బిల్‌పై సంతకం కోసం శనివారం ఉదయం తాండూర్‌కు బైక్‌పై అతని బావమరిది కక్కునూరి ప్రశాంత్(23)తో కలిసి వెళ్లి అక్కడ పనిముగించుకుని తిరిగి హైదరాబాద్ వస్తుండగా మర్గమధ్యలోని మీర్జాగూడ మూలమలుపు వద్దకు రాగానే వెనుకనుంచి అతివేగంగా వస్తున్న సిమెంట్ ట్యాంకర్ బైక్‌ను ఢీకొన్నది. ఈ ప్రమాదంలో ప్రశాంత్ అక్కడికక్కడే తల పగిలి మృతి చెందాడు. గాయాలైన రవీందర్‌ను అంబులెన్స్‌లో చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి తెలిపారు.

విద్యుదాఘాతంతో కిరాణషాపు దగ్ధం



కాలిపోయిన వస్తువులు

మొయినాబాద్ : విద్యుత్ షార్ట్ సర్క్యూట్ మూలంగా మంటలు చెలరేగి ఓ కిరాణ దుకాణంలోని వస్తువులు తగలబడ్డాయి. మొయినాబాద్ మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి నర్సింహ కిరాణ అండ్ జనరల్ స్టోర్‌ను శుక్రవారం రాత్రి మూసి వెళ్లారు. అర్ధరాత్రి దాటిన తరువాత షాపు లోంచి మంటలు చెలరేగడంతో గమనించిన గూర్ఖా విషయాన్ని షాపు యజమానికి తెలియజేశాడు. యజమాని వచ్చి కరెంటు నిలిపివేసి మంటలు ఆర్పేలోపు దుకాణంలో ఉన్న సామాన్లు కాలిపోయాయి. శనివారం మొయినాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.

ఖాతాదారుడి ఖాతాలోంచి రూ.20 వేలు మాయం

పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు

మొయినాబాద్ : నాపేరు రాహుల్.. నేను ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్‌ను మాట్లాడుతున్నాను.. మీకు ఎస్‌బీఐలో ఖాతా ఉంది కదా ఆ ఖాతాకు సంబంధించిన ఏటీఎం బ్లాక్ అయ్యింది దాన్ని రెన్యూవల్ చేయాలి.. మీ ఆధార్‌కార్డు నెంబర్ చెప్పండి అంటూ ఓ వ్యక్తి బ్యాంకు ఖాతాదారుడికి ఫోన్‌చేశాడు. అది నిజమే అని నమ్మిన ఖాతాదారుడు వివరాలు చెప్పాడు. ఖాతాదారుడిని మాటల్లో పెట్టిన మాయగాడు ఏటీఎం పిన్ నెంబర్‌ను తెలుసుకుని అతని ఖాతాలోంచి రూ.20వేలు తన ఖాతాలోకి వేసుకున్నాడు. మోసపోయిన ఖాతా దారుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

మంత్రి ఆదినారాయణరెడ్డిపై ఆర్జీఐఏ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

శంషాబాద్ : దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఏపీ మంత్రి ఆదినారాయణరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరుతూ లంబాడీ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు కె.రామునాయక్ శనివారం రాత్రి ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.



గ్రామాభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నట్లు చిలుకూరు సర్పంచ్ గున్నాల సంగీత అన్నారు. శనివారం మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో గ్రామ పంచాయతి నిధులు రూ: 20 లక్షలతో చేపడుతున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో నెల కొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. -మొయినాబాద్

ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలి

భారత సురక్షా సమితి రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌యాదవ్

శంకర్‌పల్లి: ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భారత సురక్షా సమితి రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌యాదవ్ తెలిపారు. శంకర్‌పల్లిలోని కాశెట్టి ఫంక్షన్ హాల్‌లో శనివారం భారత సురక్షా సమితి ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ సమయంలో జైలుకు వెళ్లిన వారికి సన్మాన కార్యక్రమం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణకు, ప్రజాస్వామ్య విలువలు కాపాడేందుకే ఆనాటి ప్రభుత్వంపై పోరాటం చేయడం జరిగిందని వివరించారు. 1975 జూన్ 25న భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజని అన్నారు. 1975



మాట్లాడుతున్న అశోక్‌యాదవ్

లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్ రాయ్‌బరేలి నియోజకవర్గంలో అక్రమాలకు పాల్పడి ఇందిరాగాంధీ ఎన్నిక య్యారని అలహాబాద్ హైకోర్టు తీర్పునిచ్చిందని, సుప్రీం కోర్టు సైతం అదే తీర్పునివ్వడంతో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించిందని గుర్తు చేశారు. అనాడు ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని పోరాటం చేశామని అన్నారు. ప్రభుత్వాన్ని ఎదిరించడంతో జైలు పాలయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ప్రభుత్వం ఇప్పటికైనా పలు సౌకర్యాలు కల్పించాలని డిమాండు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఎమర్జెన్సీలో జైలుకెళ్లిన వారికి పింఛన్ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో భారత సురక్షా సమితి రాష్ట్ర కార్యదర్శి విజయ్ కుమార్ గద్రేజీ, జిల్లా అధ్యక్షుడు ఆలంపల్లి రాంరెడ్డి, వీహెచ్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడు మిర్యాల కాశీనాథం, బీజేపీ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, నాయకులు మిర్యాల శ్రీనివాస్, మిర్యాల మహేష్, నరోత్తంరెడ్డి, విఠ్ఠోబా, మాశెట్టి రాఘవేందర్, పూర్ణచందర్, చంద్, జయరాంరెడ్డి తదితరులు ఉన్నారు.



బోడంపహాడ్‌లో ధ్వజస్తంభం ఏర్పాటు చేస్తున్న గ్రామస్థులు

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

షాబాద్ : బోడంపహాడ్ గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన కార్యక్రమాలు భక్తిభావంతో కొనసాగాయి. శనివారం ముగింపు కార్యక్రమంలో హోమాలు నిర్వహించారు. హనుమన్‌దేవాలయం ఎదుట రాతి ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన చేశారు. భక్తులకు అన్నదానం చేశారు.

నేడు ఆర్యవైశ్య సంఘ సమావేశం

చేవెళ్ల రూరల్ : ఈనెల 20వ తేదీన మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆ సంఘం నిర్వాహకులు వీరేందర్ గుప్త, శ్రీరాం రమేశ్ గుప్త తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ... మండల కేంద్రంలోని ఈశ్వర్ బాంకెట్ హాల్‌లో ఉదయం 11 గంటలకు ఆర్యవైశ్య సంఘం సమావేశం ఉంటుందన్నారు. ఆర్యవైశ్యులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.



అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న డాక్ సేవకులు

డాక్ సేవకుల వినూత్న నిరసన

మొయినాబాద్: పోస్టాఫీసుల్లో పనిచేసే గ్రామీణ డాక్ సేవకుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ నాయకులు మల్లారెడ్డి అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపడుతున్న సమ్మె కొనసాగుతుంది. శనివారం మండల కేంద్రంలోని పోస్టాఫీసు వద్ద గ్రామీణ డాక్ సేవకులు వినూత్న రీతిలో అర్ధనగ్న ప్రదర్శన చేస్తూ నిరసన తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని అన్నారు.

భక్తులతో కిటకిట లాడిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం



దేవాలయంలో స్వామి వారి సేవ

చేవెళ్ల రూరల్ : శ్రావణ శనివారం కావడంతో చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవాలయం భక్తులతో కిటకిట లాడింది. ఉదయం 5 గంటల నుంచి స్వామివారికి పంచామృతం, అభిషేకం, తులసీ సహస్ర నామార్చన, పూజలు చేశారు. అలాగే సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి సేవ కార్యక్రమాలు కొనసాగించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దేవుని వామనా చార్యులు, దేవస్థానం ఈవో శ్రీనివాసులు, చేవెళ్ల ఎంపీడీవో రత్నమ్మ, పూజారులు దేవుని రమకాంత్ భక్తులు ఉన్నారు.

గురుకుల పేరెంట్స్ కమిటీ ఎన్నిక

చేవెళ్ల రూరల్ : తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేవెళ్ల మండల పేరెంట్స్ అసోసియేషన్ కమిటీని ఎంపిక చేశారు. చేవెళ్ల మండల అధ్యక్షుడుగా ఎస్. ప్రేమ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా ధనలక్ష్మి, అనిత, లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా కె. సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఆనందం, చెంద్రయ్య, శ్రీనివాస్, కోశాధికారిగా రాములు, సలహాదారులుగా విఠలయ్య, అనంతరాములు, మల్లేశను ఎన్నుకున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు.

'మొక్కలు నాటి సంరక్షించండి'



చేవెళ్లలో మొక్క నాటుతున్న పోలీసులు



శంకర్‌పల్లిలో మొక్క నాటుతున్న సబ్‌రిజిస్ట్రార్ సయ్యద్ సిరాజ్ అన్వర్

చేవెళ్ల రూరల్ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించుకోవాలని చేవెళ్ల ఏఎస్సై భీంరావ్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని మారిక స్కూల్‌లో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెట్లు ఉంటేనే వర్షాలు సకాలంలో కురుస్తాయన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు ఉన్నారు.

శంకర్‌పల్లిలో: మొక్కలు నాటి పర్యావరణ హితానికి పాటు పడాలని శంకర్‌పల్లి సబ్‌రిజిస్ట్రార్ సయ్యద్ సిరాజ్ అన్వర్ పేర్కొన్నారు. రావులపల్లి ఉన్నత పాఠశాలలో శనివారం ఆయన ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంజయ్య, అష్రఫ్‌ఖాన్, ఉపాధ్యాయులు ఉన్నారు.

108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ

మొయినాబాద్: మండల కేంద్రంలోని 108 అంబులెన్స్‌ను 108 జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ భూమా నాగేందర్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. అంబులెన్స్‌లోని మందులు, రికార్డులను పరిశీలించారు. ఈ సంవత్సరం జనవరి నుంచి జూలై ఆఖరు వరకు 770 అత్యవసర కేసులు అటెండ్ చేసినట్లు తెలిపారు. ఇందులో 240 మంది గర్భిణులను ఆసుపత్రులకు తరలించినట్లు తెలిపారు. అత్యవసర సమయాల్లో 108ను ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు. మొయినాబాద్ 108 సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

షాబాద్‌లో : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు 108 అంబులెన్స్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ప్రోగ్రామ్ మేనేజర్ నాగేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన 108 వాహనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు అత్యవసర వైద్యసేవలు అందించేందుకు ఈ 108 వాహనాలను ఏర్పాటు చేసిందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా సమన్వయ కర్త రత్నయ్య, సురాని, ఈఎమ్‌టీ పరమేశ్, పైలెట్ రవికుమార్ తదితరులు ఉన్నారు.

'పిల్లలకు టీకాలు తప్పనిసరి'

చేవెళ్ల రూరల్ : పిల్లలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని ఎన్కెపల్లి సర్పంచ్ వనం లతామహేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వైద్య సిబ్బందిచే టీకాలు వేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. పిల్లలను వ్యాధుల నుంచి దూరం చేసేందుకు తట్టు, రూబెల్లా టీకాలు ఉపయోగకరంగా ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

షాబాద్‌లో : పిల్లలకు రుబెల్లా వాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని, ఇది వారి ఆరోగ్యానికి ఎంతో ఉపయోగంగా ఉంటుందని పోతుగల్ సర్పంచ్ రవీందర్‌నాయక్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీహెచ్‌వో గోపాల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని పోతుగల్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు ఆయూబ్, పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శంకర్‌పల్లిలో: పిల్లలకు తప్పనిసరిగా తట్టు రూబెల్లా వ్యాక్సినేషన్ వేయించాలని వైస్ ఎంపీపీ, రామక్రిష్ణా విద్యాలయం కరస్పాండెంట్ శశిధర్‌రెడ్డి పేర్కొన్నారు. శంకర్‌పల్లిలోని రామక్రిష్ణా విద్యాలయంలో శనివారం విద్యార్థులకు తట్టు రుబెల్లా వ్యాక్సినేషన్ వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు తప్పనిసరిగా తట్టు రూబెల్లా వ్యాక్సినేషన్ వేయించవచ్చని, దీంతో రోగాలు దరిచేరవని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామక్రిష్ణారెడ్డి, డీవీవో గణేష్‌రావు, డాక్టర్ నాగనిర్మల వైద్య సిబ్బంది ఉన్నారు.

వీఆర్‌ఏలను నాలుగో తరగతి

ఉద్యోగులుగా గుర్తించాలి'

మొయినాబాద్: వీఆర్‌ఏలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి జంగయ్య పేర్కొన్నారు. శనివారం మొయినాబాద్‌లో వీఆర్‌ఏల మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, వీఆర్‌ఏలు కష్టపడి పనిచేస్తున్నా వారికి సరైన వేతనం ఇవ్వడం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు నర్సింహులు, కార్యదర్శి ప్రవీణ్, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

నేడు 'మానవతా విలువలు-ఉపాధ్యాయుని పాత్ర'

అంశంపై సదస్సు

చేవెళ్ల రూరల్ : భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన మండల కేంద్రంలో మానవతా విలువలు- ఉపాధ్యాయుని పాత్ర అనే అంశంపై సదస్సు నిర్వహించడం జరుగుతుందని సేవా సమితి కమిటీ కన్వీనర్ సత్యం తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ... ఈ సదస్సు మండల కేంద్రంలోని స్ఫూర్తి బాంకెట్ హాల్‌లో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలలోని ఉపాధ్యాయులు, లెక్చరర్స్ సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

'దశలవారీగా గ్రామాభివృద్ధికి కృషి'

చేవెళ్ల రూరల్ : గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఎన్కెపల్లి సర్పంచ్ వనం లతా మహేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని ఎన్కెపల్లి అనుబంధ గ్రామమైన ఈర్లపల్లిలో నూతనంగా వేసిన బోరును ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

సూర్యలక్ష్మీ కాటన్ మిల్లులో కార్మికునిగా పనిచేసి ఇటీవల మృతి చెందిన కృష్ణయ్య కుటుంబాన్ని శనివారం బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తల్లోజు ఆచారి పరామర్శించారు. మృతుడి కుటుంబానికి బీఎమ్ఎస్ తరపున రూ.28వేల చెక్కును ఆచారి అందజేశారు. కార్మిక నాయకులు లక్యానాయక్, శంకర్‌రావు, సెన్సార్ బోర్డు మెంబర్ రాం రెడ్డి, రవిరాథోడ్, రాములమ్మ పాల్గొన్నారు. - (ఆమనగల్లు)



జ్ఞాపకాలను పదిలంగా ఉంచేది ఫొటోనే..





ఆమనగల్లు, కడ్తాలలో చిత్రపటానికి నివాళులర్పించి ఫొటోగ్రాఫర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే వంశీ

- ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం
- లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఫొటోగ్రాఫర్లకు సన్మానం
- కడ్తాల్, ఆమనగల్లులో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి

ఆమనగల్లు: మధుర జ్ఞాపకాలను భద్రంగా పదిలం చేసేది, కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపేది ఒక్క ఫొటోగ్రఫీ మాత్రమేనని కల్వకుర్తి ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. వెయ్యిపదాలతో వినిపించలేని భావాన్ని ఒక్క ఫొటోతో చెప్పవచ్చని ఆయన పేర్కొన్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డు కార్యాలయంలో శనివారం యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి హాజరయ్యారు. ఫొటోగ్రఫీ సృష్టికర్త లూయిస్ డగరే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రెస్ ఫొటోగ్రాఫర్స్ ఎమ్.ఏ ఖలీల్, ఎమ్.ఏ.అలీమ్, ఎమ్.ఎ.రబ్బాని, అఫీజ్, నాజర్, ఖలీమ్‌లకు ఎమ్మెల్యే పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు కృష్ణనాయక్, కృష్ణయాదవ్, సురేశ్‌నాయక్, వస్పుల శ్రీశైలం, జంతుక అశోక్, కృష్ణ, రాఘవేందర్, కండె సాయి, కరీమ్,పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

ఆమనగల్లు లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో స్థానిక భవాని గార్డెన్‌లో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఫొటోగ్రాఫర్లు, ఖాదర్, ఖలీల్, చందు, పాష, జబ్బార్, గిరి, అలీమ్, అఫీజ్‌లను లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కండె సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు పాపిశెట్టి రాము, కార్యదర్శి మోహన్ రెడ్డి, కోశాదికారి మదుసూధన్ రెడ్డిలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, నాయకులు కర్నాటి కొండల్ రెడ్డి, ఎమ్.డి.పాష,సూర్యప్రకాశ్, భద్రయ్య, టి.రాంరెడ్డి, రూపం వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫొటో, వీడియో గ్రాఫర్స్ సంఘం ఆధ్వర్యంలో..

ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫొటో గ్రాఫర్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. లూయిస్ డాగరే చిత్ర పటానికి పూమాలలు వేసి నివాళులర్పించారు. ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం, గౌరవ అధ్యక్షుడు ఎమ్.ఏ.ఖలీల్, ఉపాధ్యక్షుడు శేఖర్, సభ్యులు శేఖర్, బిక్కు, చందు, గిరి, శ్రీశైలం, నర్సింహ, రామకృష్ణ, రాజు, రఫీ, రమేశ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లి : మండల కేంద్రంలో ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు ఎమ్.ఏ. రాహూఫ్ ఆద్వర్యంలో ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కెమెరాను కనుగొన్న లూయిస్ డాగ్రే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. నాయకులు సుధీర్‌రెడ్డి, రాహూఫ్, శేఖర్‌యాదవ్, శేఖర్, శ్రీకాంత్, మధు, జగన్, రమేశ్, కిరణ్, విజయ్, శ్రీకాంత్, వేణు, అశోక్, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్ : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కడ్తాల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఫొటోగ్రాఫర్లతో కలిసి కేక్‌కట్‌చేశారు. సర్పంచ్ వేణుగోపాల్, ఫోట్రోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు నయీమ్, రబ్బాని,కిరణ్, రాంచందర్, రమణ, అశోక్, నాయకులు రాములు, నర్సింహ, దాసు, మల్లేశ్‌గౌడ్, యాదయ్య, షర్ఫోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మాడ్గుల: మాడ్గులలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కేక్‌కట్ చేసి సంఘం నాయకులు ప్రజలకు పంచిపెట్టారు. ఫొటో గ్రాఫర్లను అసం ఘటిత కార్మికులుగా ప్రభుత్వం గుర్తించి చేయూత నందించాలని నాయకులు కోరారు. సంఘం నాయకులు గడ్డం జంగయ్య, శంకర్‌గౌడ్, ప్రకాశ్, ఈశ్వర్, శంకర్, శేఖర్, రామ్, కరీమ్ పాల్గొన్నారు.



లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..



ఫొటో, వీడియోగ్రాఫర్స్ సంఘం ఆధ్వర్యంలో..

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం : హరిప్రసాద్



పరామర్శిస్తున్న జడ్పీటీసీ హరిప్రసాద్, ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు రమేశ్ బాబు

ఆమనగల్లు : షార్ట్‌సర్క్యూట్, సిలిండర్ పేలి ఇళ్లు దగ్ధమై సర్వం కోల్పోయి రోడ్డునపడ్డ పట్టణానికి చెందిన పోలిశెట్టి లక్ష్మయ్య కుటుంబాన్ని ఆర్యవైశ్య సంఘం తరపున అన్ని విధాల ఆదుకుంటామని, ప్రభుత్వ పరంగా కూడా తగిన సహాయం అందేలా చూస్తామని ఆమనగల్లు జడ్పీటీసీ సభ్యుడు కండె హరిప్రసాద్, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు, లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ జూలూరి రమేశ్ బాబులు అన్నారు. శనివారం లక్ష్మయ్య ఇంటిని ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి వారు సందర్శించారు. కుటుంబాన్ని పరామర్శిం చారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు డాక్టర్ వాసు, అర్థం శ్రీనివాస్, రాంనరేశ్, దాచేపల్లి రమేశ్, రవి, పస్పుల జగన్, నర్సింహ, సాయి, నర్సింహ, మంచుకొండ విష్ణు, శేఖర్, రంగయ్య, కళావతి, సత్యం, వెంకటయ్య తదితరులు ఉన్నారు. అదేవిధంగా పోలిశెట్ట లక్ష్మయ్య కుటుంబా నికి సహృదయ ఫౌండేషన్ తన వంతు చేయూతనందిం చింది. 1992 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు సహృదయ ఫౌండేషన్ పేరిట పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఫౌండేషన్ సభ్యులు రూ.10వేలు సహాయం అందించారు. ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వేణుగోపాల్,రేగటి శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షుడు మల్కేడి భన్సిలాల్, సభ్యులు రమేశ్, శంకర్ ఉన్నారు.

రూబెల్లా టీకాలు విధిగా వేయించాలి : వైద్యాధికారి శారదాబాయి



9 నెలల నుంచి 15 ఏళ్లలోపు బాల బాలికలకు తల్లిదండ్రులు విధిగా మీజిల్స్, రుబెల్లా టీకాలు వేయించాలని తలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారిణి శారదబాయి అన్నారు. శనివారం కడ్తాల మండలం సాలార్‌పూర్, రావిచేడ్, మక్తమాదారం, చల్లంపల్లి గ్రామాలలో తలకొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు టీకాలు వేశారు. సర్పంచ్‌లు యాట నర్సింహ, అంతమ్మ, లక్ష్మీకస్ననాయక్, నరేందర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. - (కడ్తాల్:

స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని ఎన్ఎస్‌యూఐ ధర్నా

ఆమనగల్లు: ద్యార్థుల స్కాలర్‌షిప్‌ల, ఫీజ్ రీయంబర్స్‌మెంట్ విడుదలలో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఎన్ఎస్‌యు ఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వ హించారు. మండల అధ్యక్షుడు సురేశ్ నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ర్యాలీగా వెళ్లి ఆందోళన చేపట్టారు. తహసీల్దార్ రామ్మోహన్‌కు వినతిపత్రం అందజేశారు. ఫీరోజ్, రాజు, రాఘవేందర్, రాము, మల్లేశ్ నాయక్, వినోద్, సురేశ్, రమేశ్, భాస్కర్, రాజు పాల్గొన్నారు.

ప్రోటోకాల్ పాటించని ఎమ్మెల్సీ : ఎంపీపీ

మాడ్గుల : ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రోటోకాల్ పాటించడం లేదని మాడ్గుల ఎంపీపీ జైపాల్ నాయక్ ఆరోపించారు. ఎంపిపినైన తనకు తెలియకుండా మాడ్గుల మండలం ఇర్విన్‌గ్రామంలో శుక్రవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ,ప్రారంభోత్సవాలు చేయడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. మాడ్గులలో శనివారం జైపాల్‌నాయక్ విలేకరులతో మాట్లా డారు. సమావేశంలో ఎంపిటిసిలు లాలయ్యగౌడ్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

'కౌలు రైతులకు పింఛన్ ఇవ్వాలి'

మాడ్గుల : మండలంలోని 60 సంవత్సరాలు నిండి కౌలు రైతులకు, ప్రతి రైతుకు నెలకు రూ. 5 వేలు పించన్ ఇవ్వాలని రైతు సంఘం నాయకులు యాదయ్య, మదుసూధన్ రెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం తహసీల్దార్ పాండు నాయక్‌కు వారు వినతి పత్రం అందజేశారు. కాలం కలిసి రాక, పంటలు చేతికందక ప్రతి ఏటా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పించన్ ఇచ్చి ఆదుకోవాలన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి వారి పిల్లలకు విద్య,వైద్యం ఉచితంగా అందించాలన్నారు.

డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె : జీడీఎస్‌లు



ఆచారికి వినతిపత్రం ఇస్తున్న పోస్టల్ సిబ్బంది

ఆమనగల్లు : అఖిల భారత గ్రామీణ తపాల ఉద్యోగుల నిరవధిక సమ్మెలో భాగంగా నాల్గోవ రోజు శనివారం సబ్‌పోస్టాఫీస్ ఎదుట జిడిఎస్‌లు ధర్నా నిర్వహించారు. సబ్ పోస్టాఫీస్ పరిధిలోని ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్, మాడ్గుల మండలా లకు చెందిన గ్రామీణ తపాల ఉద్యోగులు ధర్నాలో పాల్గొన్నారు. డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని నాయకులు హెచ్చరించారు. సమ్మె శిబిరాన్ని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తల్లోజు ఆచారి సందర్శించి దీక్షలో కూర్చున్న జిడిఎస్‌లకు సంఘీభావం ప్రకటించారు. ఆచారికి వారు వినతి పత్రం అందజేశారు. జిడిఎస్ ఉద్యోగుల సంఘం నాయకులు కె.ఎస్.యాదయ్య, విష్ణుమూర్తి, వెంకటేశ్వర్‌రెడ్డి, మల్లేశ్, మొగులమ్మ, నషీరోద్దిన్, నారాయణ, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యులకు తెలుపకుండా నిధులు ఖర్చు చేస్తే ఎలా?

తలకొండపల్లి : ఎంపిటిసి సభ్యులకు తెలుపకుండా మండల పరిషత్ నిధులు ఎలా ఖర్చు చేశారని పలువురు ఎంపిటిసి సభ్యులు ఎంపిపి లక్ష్మీదేవి, ఎంపిడిఓ శ్రీనివాసాచార్య లను ప్రశ్నించారు. ఇష్టారాజ్యంగా నిధులు ఖర్చు చేస్తే తాము ఉండి ఫలితమేమిటని మండిపడ్డారు. మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి లక్ష్మీదేవి రఘురాములు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి జడ్పిటిసి నర్సింహ, వైస్ ఎమ్‌పిపి సువర్ణ, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు వివిద శాఖల అధికారులు హాజరయ్యారు. సిసి రోడ్లకు మ్యాచింగ్ గ్రాంట్ నిధులు ఎక్కడివని ఎంపిపిని ప్రశ్నించారు. తహసీల్దార్ జ్యోతి, ఎంపిడిఓ శ్రీనివాసాచార్య, ఏఓ రాజు, తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో టీఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం : గోలి



మాట్లాడుతున్న గోలి శ్రీనివాస్‌రెడ్డి

ఆమనగల్లు : కల్వకుర్తి నియోజకవర్గంలో బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసి 2019 ఎన్నికల్లో టిఆర్ఎస్ జెండాను ఎగర వేయడం ఖాయమని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోలి శ్రీనివాస్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోనిటీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకుపోయి పార్టీని ప్రజలకు మరింత చేరువ చేసేలా ప్రతి కార్యకర్త, టిఆర్ఎస్ యువజన శ్రేణులు కార్మోన్ముఖులు కావాలని ఆయన పిలుపు నిచ్చారు. నాడు స్వరాష్ట్ర సాధన కోసం ఉద్యమ పోరాటాలు జరిపిన తరహాలోనే కల్వకుర్తి అసెంబ్లీలో టిఆర్ఎస్ జెండా ఎగర వేసేందుకు ప్రతి ఒక్కరు కంకణబద్దులు కావాలని అందుకు తాను సామాన్య కార్యకర్తలకు సైతం అనునిత్యం అందుబాటులో ఉంటానని ఆయన భరోస ఇచ్చారు. కడ్తాల మండలం మైసిగండి మైసమ్మ దేవాలయం వద్ద శనివారం కల్వకుర్తి నియోజకవర్గ టిఆర్ఎస్ యువసైన్యం, జిఎస్ఆర్ యువసేనల ఆద్వర్యంలో ఆత్మీయ కలయిక పేరిట సమావేశం ఏర్పాటు చేశారు. కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోరటి శ్రీనివాస్ అద్యక్షతన జరిగిన సమావేశానికి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో టిఆర్ఎస్ యువజన విభాగం, జిఎస్ఆర్ యువసేన అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంటువ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలి

వైస్ ఎంపీపీ దన్నె బాషయ్య

మంచాల : ముసురు వానలతో గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని వైస్ ఎంపీపీ దన్నె బాషయ్య చెప్పారు. శనివారం 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధితో మాట్లాడుతూ అంటు వ్యాధుల నివారణకు ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా గ్రామాల్లో ఎక్కడ చూసినా డ్రైనేజీలు చెత్తాచెదారంతో నిండిపోయి దుర్వాసన వస్తోందనీ, అంతేగాక పిచ్చిమొక్కలతో వీధులు అస్తవ్యస్తంగా మారాయని చెప్పారు. వీటిపై దోమలు, ఈగలు నివాసాలు ఏర్పాటుచేసుకుని అంటు వ్యాధులకు కారణమవుతాయని తెలిపారు. యంత్రాంగం సత్వరమే స్పందించి పారిశుధ్య నివారణకు బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ చేసి దోమలు, ఈగలను నియంత్రించాలని కోరారు.


లింగంపల్లిలో మొరం పరిచి నాసిరకంగా వేస్తున్న సీసీ రోడ్డు

నాసిరకంగా సీసీ రోడ్డు నిర్మాణం

తెలుగు రైతు జిల్లా నాయకుడు బత్తుల మోహన్‌రెడ్డి

మంచాల : మండల పరిధిలోని లింగంపల్లిలో సీసీరోడ్డు నిర్మాణ పనులు నాసిరకంగా కొనసాగుతున్నాయని టీడీపీ అనుబంధ తెలుగురైతు జిల్లా నాయకుడు బత్తుల మోహన్‌రెడ్డి ఆరోపించారు. టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మహేందర్, నాయకులు బత్తుల సుదర్శన్‌రెడ్డి, అయిలేష్ యాదవ్, మూర్తి తదితరులలో కలిసి శనివారం విలేకరులతో మాట్లాడారు గ్రామాల్లో లక్షలు వెచ్చించి నిర్మిస్తున్న సీసీ రోడ్డు, అంతర్గత భూగర్భ డ్రైనేజీ పనులు నాసిరకంగా ఉన్నాయని చెప్పారు. లింగంపల్లిలో కొనసాగుతున్న పనుల్లో మొరం పరిచి సీసీ రోడ్డు వేస్తున్నారని ఆరోపించారు. అధికారులు సత్వరమే స్పందించి పనుల నాణ్యతపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేదంటే ప్రజలతో కలిసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

విద్యార్థులకు ఆట వస్తుల పంపిణీ

యాచారం : మండల పరిధిలోని నందివనపర్తి పంచాయతీ బొల్లిగుట్ట తండా పాఠశాల విద్యార్థులకు ఉపాధి హామీ సిబ్బంది ఆట వస్తువులను శనివారం పంపిణీ చేశారు. ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్లు కె.శ్రీనివాస్‌గౌడ్, జి.గోవర్ధన్, ఎల్.శ్రీనివాస్ విద్యార్థులకు అందజేశారు. చేశారు. మారుమూల తండా పాఠశాల విద్యార్థులకు ఆటవస్తువులు అందజేయడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు నర్సింహాతో పాటు తండావాసులు వారిని అభినందించారు.

భూసమస్యలపై ఉద్యమించాలి..

వ్య.కా.స. జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్

మంచాల : భూసమస్యలపై ఉద్యమించాలని సీపీఎం అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.జగన్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంచాలలోని కా. కృష్ణమూర్తి భవన్‌లో శనివారం ఏర్పాటుచేసిన వ్య.కా.స. మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రెవెన్యూ రికార్డుల నిర్వహణ తప్పుల తడకగా ఉందని విమర్శించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో బాండెడ్ లేబర్ కింద పట్టాలు కల్పించిన రైతులకు సంబంధించిన వివరాలు రికార్డుల్లో నమోదు చేసి పహానీలు ఇవ్వాలన్నారు. ఇంకా కబ్జాలో ఉన్న రైతుల పేర్లు పట్టాకాలంలో లేవని, సర్టిఫికెట్లు కల్గిఉన్న రైతులకు భూపంపిణీ చేయలేదని చెప్పారు. శ్మశానవాటికల కోసం అన్నిగ్రామాల్లో స్థలాలు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో వ్య.కా.స. మండల కార్యదర్శి ఈ.స్వామి, అధ్యక్షుడు కాళ్ల జంగయ్య, సభ్యులు పి.గోపాల్, తాండ్రకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జగన్

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం : టీఆర్ఎస్ పార్టీని గ్రామగ్రామాన బలోపేతం చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లాలని టీఆర్ఎస్ పార్టీ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు ఎంపల్ల నిరంజన్‌రెడ్డి అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నంలోని వైఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో మండల పరిధిలోని టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. రైతులకు పంటల పెట్టుబడుల పథకం ప్రవేశపెట్టడమనేది వ్యవసాయ రంగానికి ఎంతో తోడ్పాటునందించడమేనని చెప్పారు. ఆసరా పెన్షన్లు, పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహానికి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలు అజరామరమన్నారు. పార్టీకి కార్యకర్తలే పట్టుగొమ్మలనీ, వారి యోగక్షేమాలు చూసుకోవాల్సిన బాధ్యత నాయకులపై ఉందని చెప్పారు. అనేక సాగు నీటి ప్రాజెక్టులను తీసుకొచ్చి బీడు భూములను సస్యశ్యామలం చేయడం కోసం కేసీఆర్ ప్రభు త్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. స్థానికంగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో ఏనాడూ లేనిది పెద్దఎత్తున అభివద్ధి పనులు అమలవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. పార్టీలో కష్టపడే కార్యకర్తలకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని చెప్పారు.

సమావేశంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు జె.పి.శ్రీనివాస్‌రావు, బర్ల జగదీశ్వర్‌యాదవ్, ఎంపీటీసీలు కొప్పు జంగయ్య, జక్కుల లక్ష్మయ్యయాదవ్, సర్పంచ్ గుండ్ల దానయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న గ్రామశాఖ అధ్యక్షులు


ఎమ్మెల్సీని సన్మానిస్తు ముత్యాలమ్మ దేవాలయ సిబ్బంది

ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలి

ఎమ్మెల్సీ రాంచందర్‌రావు

యాచారం : ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని ఎమ్మెల్సీ రాంచందర్‌రావు అన్నారు. శనివారం ఆయన యాచారంలోని ముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిసౌభ్రాతృత్వం కలిగి ఉండాలన్నారు. దైవచింతన లేకపోతే మానసిక వేదనకు గురవుతారని ఆయన చెప్పారు. యాచారం మండలాభివృద్ధికి రూ. 10 లక్షలు ఇస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తోన్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో తాము అధికారంలోకి వస్తామని జోస్యం చెప్పారు. భారతీయ జనతా పార్టీ దేశాభివృద్ధికి కృషిచేస్తున్నట్లు చెప్పారు. జిల్లా సమగ్రాభివృద్ధికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆయన వెంట బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పు బాష, మండల అధ్యక్షుడు బి.శ్రీధర్‌రెడ్డి, నాయకులు ఎం.అంజయ్యయాదవ్, జగదీష్ యాదవ్, రాజు తదితరులు ఉన్నారు.

నాలుగో రోజూ కొనసాగిన డాక్ సేవక్ ఉద్యోగుల సమ్మె



'పట్నం' చౌరస్తాలో ఆందోళన చేస్తున్న డాక్ సేవక్ ఉద్యోగులు

ఇబ్రహీంపట్నం : అఖిల భారత గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ ఆధ్వర్యంలో డాక్ సేవక్ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె శనివారం ఇబ్రహీంపట్నంలో నాలుగో రోజూ కొనసాగింది. పోస్టాఫీస్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. ఈ సమ్మెతో ఇబ్రహీంపట్నం, రాయపోల్, యాచారం, రాగన్నగూడ సబ్ ఆఫీస్ పరిధిలోని 50 బ్రాంచిల్లో కార్యకలాపాలు నిలిచిపోయి జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమ్మె వల్ల ఆసరా పెన్షన్లు, రోజువారి బట్వాడా నిలిచిపోయాయి. జీడీఎస్‌లకు 8 గంటలు పనికల్పించి సివిల్ సర్వెంట్ హోదా ఇవ్వాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. టార్గెట్ల పేరుతో జీడీఎస్‌లను వేధించడం తగదన్నారు. ఢిల్లీ క్యాట్ ప్రిన్సిపల్ బెంచ్, చెన్నై క్యాట్ బెంచ్ తీర్పు ప్రకారం జీడీఎస్‌లకు పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమ్మెలో యూనియన్ డివిజన్ అధ్యక్షుడు ఎం.అంజయ్య, కార్యదర్శి కె.అంజిరెడ్డి, ఎన్.రాజిరెడ్డి, డొంకని శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లపై సర్వేచేస్తున్న రెవెన్యూ అధికారులు

యాచారం : మండలంలో ఇందిరమ్మ ఇళ్లపై రెవెన్యూ అధికారులు శనివారం సర్వే చేస్తున్నారు. మండలంలో 350 ఇళ్లున్నట్లు తహసీల్దార్ పద్మనాభరావు తెలిపారు. గతంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరై కట్టుకోలేని పేదలకు ఇంటి నిర్మించుకునేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గతంలో సగం ఇల్లు నిర్మించి వదిలేసిన వారికి బిల్లు ఇవ్వడంతో పాటు పూర్తిస్థాయిలో నిర్మించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రెవెన్యూ అధికారులు చెప్పారు. ఇల్లు కట్టుకోలేని పేదలకు బిల్లులు ఇప్పించి ఇళ్లను పూర్తి చేస్తామని అధికారులు చెప్పారు.

'తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి'


తహసీల్దార్ పద్మనాభరావుకు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

యాచారం : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని బీజేపీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొక్క నర్సింహారెడ్డి, కొప్పు బాష డిమాండ్ చేశారు. శనివారం వారు యాచారం మండల తహసీల్దార్ పద్మనాభరావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకపోతే ఆందోళన చేస్తామన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బి.శ్రీధర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, గోగిరెడ్డి లచ్చిరెడ్డి, ఎం.అంజయ్య యాదవ్, అంబోజు జగదీష్‌యాదవ్, గోగికార్ రమేష్, డి.రాజు, నాగటి యాదయ్య, ఆర్. విజయ్‌కుమార్‌లు తదితరుల పాల్గొన్నారు.

కూరగాయల సాగుపై రైతులకు శిక్షణ

మంచాల : మండలానికి చెందిన పంట కాలనీ రైతులకు కూరగాయల సాగుకు సంబంధించి నూతన పద్ధతులపై రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ పరిశోధన కేంద్రంలో శిక్షణాకార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల ఉద్యానవనశాఖ విస్తరణాధికారి రాజేష్ తెలిపారు. కూరగాయల పెంపకం చీడపీడల నివారణ, సస్యరక్షణ చర్యలకు సంబంధించి శాస్త్రవేత్తలతో క్షేత్రస్థాయి అవగాహన కల్పించినట్లు తెలిపారు. నారుమడులను రాయితీపై రైతులకు పంపిణీ చేస్తామని ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీ, ఇతర రైతులకు 90 శాతం రాయితీపై కూరగాయల నారును సరఫరా చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్‌లో జరిగిన శిక్షణాకార్యక్రమానికి తరలిన మండల రైతులు

జడ్పీ నిధులపై లొల్లి..



వినతిపత్రం ఇస్తున్న సభ్యులు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి ప్రతినిధి/ రంగారెడ్డి అర్బన్) : స్థానిక సంస్థలకు నిధుల విడుదలలో జరుగుతున్న జాప్యంపై రంగారెడ్డిజడ్పీ సమావేశంలో ప్రతిపక్ష సభ్యులు తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్థానిక సంస్థలకు నిధులు విడుదల చేయకపోవడంతో తాము గ్రామాల్లో తిరగలేకపోతున్నామని ప్రతిపక్ష సభ్యులు సమావేశం ఆరంభలోనే ఆందోళనకు దిగారు. జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అధ్యక్షతన శనివారం జరిగిన జడ్పీ సమావేశానికి రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి మహేందర్ రెడ్డితో పాటు మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డి, వికారాబాద్ కలెక్టర్ దివ్య, రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ సుందర్ అబ్నార్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, అధికారులు పాల్గొన్నారు. సమావేశం ప్రారంభంకాగానే స్థానిక సంస్థల నిధులపై ప్రతిపక్ష సభ్యులు ఆందోళనకు దిగారు. స్థానిక సంస్థలకు నిధుల విడుదల విషయంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుండడంతో అభివృద్ధి కుంటుపడుతుందని ఆరోపించారు. స్థానిక సంస్థలకు ఇవ్వాల్సిన నిధులను ప్రభుత్వం తమ ఖాతాలో వేసుకుంటుందని దీంతో స్థానిక సంస్థలు నిర్వీర్యమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు లేక స్థానిక సంస్థలు ఇబ్బందులు పడుతున్నాయని ఈ విషయంపై పలు మార్లు ప్రభుత్వానికి విన్నవించినా స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిధులు లేక స్థానిక సమస్యలు పరిష్కరించలేకపోతున్నామని వాపోయారు. న్యాయబద్దంగా ఇవ్వాల్సిన నిధులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల నుంచి వత్తిడులు వస్తున్నాయని ఇందువల్ల గ్రామాలకు వెళ్లలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నిధులు లేకుండా సమావేశాలు పెట్టి కూడా దండగేనని అన్నారు. తక్షణమే దీనిపై సమావేశంలో చర్చించి తీర్మానం చేయాలని అప్పటి వరకు సమావేశం జరగనీయబోమని జడ్పీకాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ జంగారెడ్డి లేచి కింద భైఠాయించారు. ఆయనకు మద్దతుగా కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ సభ్యులంతా ఫ్లకార్డులతో సమావేశంలో భైఠాయించారు. ఈ సమయంలో కొందరు అధికార పార్టీ సభ్యులు కూడా వీరికి మద్దతుగా ఫ్లకార్డులు అందించడం గమనార్హం. ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేయాలని సభ్యులు సభలో నినాదాలు ఇవ్వడంతో వారికి సర్దిచెప్పేందుకు మంత్రి మహేందర్‌రెడ్డి ప్రయత్నించారు. ఇదేసమయంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి జోక్యం చేసుకుని స్థానిక సంస్థలకు నిధులు రాకపోవడంపై తమకు బాధగా ఉందని ఈ సమస్యను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చినందున ఆందోళన విరమించాలని కోరారు. గత ప్రభుత్వాలు కూడా సీనరేజ్ నిధులు విడుదల చేయలేదని పది రోజుల్లో ఈ సమస్యను పరిష్కరించాలని తాము కూడా మంత్రిని కోరుతున్నామని చెప్పారు.

వాగ్వావాదం...

ప్రతిపక్ష సభ్యులకు అధికార పార్టీకి చెందిన కొందరు నేతలకు సమావేశంలో తీవ్ర వాగ్వివాదం జరిగింది. నిధుల సమస్యపై గతంలోనే సభలో తీర్మానం చేశామని. దీనిపై సీఎంతో చర్చించామని మరో సారి కూడా సీఎంను కలిసి నిధులు ఇవ్వాలని కోరతామని మంత్రి మహేందర్‌రెడ్డి సభ్యులకు తెలిపారు. అలాగే మరోసారి సభలో తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపుదామని ఆందోళన విరమించాలని కోరారు. అయితే దీనిపై సమావేశంలో చర్చజరగాల్సిందేనని వారంతా పట్టుబట్టారు. దీంతో మంత్రి మహేందర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేస్తూ అసెంబ్లీలో వలే చేస్తున్నారు... ఆందోళన విరమించకుంటే మా పని మేము చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. అయినా కూడా వారు ఆందోళన విరమించలేదు. దీంతో మేడ్చల్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి జోక్యం చేసుకుని స్థానిక సంస్థలకు నిధులు త్వరలోనే విడుదలవుతాయని ఈ సమస్యను ఇటీవల మేడ్చల్ వచ్చిన సీఎంకు కూడా వివరించామని ఆయన హామీ ఇచ్చారని ఇందువల్ల ఆందోళన విరమించాలన్నారు. ఒక వేళ మీరు ఇలానే నిరసన తెలిపితే తీసి అవతల పడేసే పద్దతి ఒకటి ఉందని హెచ్చరించారు. దీంతో కొందరు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మీరెందుకు ఇక్కడ మాట్లాడుతున్నారని ఎమ్మెల్యేను ఎదురు ప్రశ్నించారు. ఏ మర్యాదగా మాట్లాడండి... మీపై అసెంబ్లీ హక్కుల కమిటీలో ఫిర్యాదు చేసి అంటూ ఎమ్మెల్యే ప్రతిపక్షసభ్యులను హెచ్చరించారు. చివరకు మంత్రి ఆదేశాలతో పోలీసులు సమావేశమందిరంలోకి వచ్చి ఆందోళన చేస్తున్న సభ్యులను బయటకు తీసుకువెళ్లే యత్నం చేశారు. అయితే ప్రతిపక్ష సభ్యులు మమ్మల్ని బయటకు తీసుకువెళ్లేందుకు పోలీసులు అసవరం లేదు... మేమే సమావేశాన్ని బహిష్కసున్నామంటూ సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. ఫ్లకార్డులు పట్టుకుని ప్రభుత్వానికి వ్యతింరేకంగా నినాదాలు చేస్తూ జడ్పీలో ర్యాలీ తీశారు. స్థానిక సంస్థలకు నిధులు విడుదల చేయకుండా ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందని స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులందరినీ ఉత్సవ విగ్రహాలుగా మారుస్తుందని దుయ్యబట్టారు.

వచ్చే ఏడాది నుంచి ప్రతిరైతుకు రెండు పంటలకు రూ. 8 వేలు : మంత్రి

రైతులు అనుభవిస్తున్న కష్టాలను దూరం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఒక ఆదర్శవంతమైన పథకాన్ని వచ్చే సంవత్సరం నుంచి ప్రవేశపెట్టనున్నట్లు రాష్ట్ర రవాణా



శాఖ మంత్రి డాక్టర్ పి. మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వమే పంటకు అవసరమైన పెట్టుబ డిని అందిం చాలని నిర్ణయించినట్లు చెప్పారు. సంవత్సరంలో రెండు పంటల కోసం ఎకరానికి రూ.8 వేల చొప్పున రాష్ట్రంలోని ప్రతీ రైతుకు వచ్చే ఏడాది నుంచి ప్రభుత్వమే పెట్టుబడిని సమకూర్చనుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన ఈ పథకం దేశంలో ఆదర్శంగా నిలవనున్నట్లు చెప్పారు. ఉమ్మడి జిల్లాలో రూ. 200 కోట్లతో మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి తాగునీరు అందించనున్నట్లు తెలిపారు. అనుకున్న గడువులోగా ప్రతి ఇంటికి సురక్షితమైన నీటిని అందించనున్నట్లు చెప్పారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా వేయి కోట్లతో రోడ్డ మధ్యలో బిడ్జీలను నిర్మిస్తున్న ట్లు చెప్పారు. రూ.340 కోట్లతో 113 విద్యుత్ సబ్‌స్టేషన్లను మంజూ రు చేయటం జరిగిందని తెలిపారు. రైతులకు 9 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నట్లు, రాబోవు రోజుల్లో 24 గంటల విద్యుత్ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని తెలిపారు. కాంగ్రెస్, టీడీపీ, బీజేపీకి చెందిన కొంత మంది సభ్యులు ఉద్దేశపూర్వకంగానే సమావేశంలో భైటాయించారని మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు. జడ్పీ సమావేశాన్ని డిస్టబ్ చేశారని, నిధుల విషయంపై ఎంత నచ్చజెప్పినా వినలేదని అన్నారు. కావాలనే రాజకీయం చేశారని, ఇది మంచి పద్ధతి కాదని, వాళ్ల విజ్ఞతకే వదిలేశా అని మంత్రి పేర్కొన్నారు.

● ప్రజా సమ స్యలపై స్పందించండి : జడ్పీ చైర్‌పర్సన్

ప్ర జా సమస్యలపై అధికారులు వెం టనే స్పందిం చాలని జడ్పీ చైర్‌పర్సన్ పి. సునితారెడ్డి అన్నారు. శనివారం నిర్వహించిన జడ్పీ సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రల్లోకి తీసుకెళ్లా




లని తెలిపారు. హరితహారంపై శాఖల వారిగా నిర్ధేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో వాటిని సంరక్షించటం కూడా అంతే ముఖ్యమని చెప్పారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణకై 14వ ఆర్థిక సంఘం నిధులు మంజూరైనట్లు చెప్పారు. ప్రధానంగా సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని తెలిపారు. వరుణుడు కరుణించడంతో ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో పంటలు ఆశజనకంగా ఉన్నట్లు చెప్పారు. వ్యవసాయ రంగంలో ఆధునిక పద్దతులు పాటించేలా రైతులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఉపాధి' హామి పథకానికి వ్యవసాయ రంగాన్ని అనుసందానం చేయాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలో అనుబంధ గ్రామాల్లో రోడ్లు అస్థవ్యస్థంగా ఉన్నట్లు, అధికారులు వెంటనే రోడ్లను బాగు చేయించాలని ఆదేశించారు. కురుమ, గొల్ల, యాదవులు ఆర్థికంగా అభివృద్ది చెందటం కోసం ప్రభుత్వం గొర్రెల పథకాన్ని ప్రవేశ పెట్టిందని తెలిపారు. గొర్రెలకు మెరుగైన వైద్యం అందివ్వాలని సూచించారు.



సమావేశంలో నిరసన వ్యక్తం చేస్తున్న సభ్యులు

● దుర్మార్గపు పాలన : కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ జంగారెడ్డి



రాష్ట్రంలో దుర్మార్గపు పాలన సాగుతుందని జడ్పీకాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ జంగారెడ్డి ఆరోపించారు. జడ్పీ సమావేశం బయిష్కరించిన అనంతరం జడ్పీ ప్రాంగణంలో ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేసీఆర్ పాలనలో స్థానిక సంస్థలు పూర్తిగా నిర్వీర్యమైనట్లు పేర్కొన్నారు. సినరేజీ, స్టాంపుడ్యూటీ నిధులు విడదల చేయటంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని చెప్పారు. ఈ ఆందోళన కార్యక్రమంలో శంకర్‌పల్లి ఎంపీపీ నర్సింహులు, జడ్పీటీసీ కలావతి, మహేశ్వరం ఎంపీపీ స్నేహ, గండీడ్ ఎంపీపీ జ్యోతి, శంషాబాద్ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య, కందుకూరు ఎంపీపీ అశోక్, శామీర్‌పేట జడ్పీటీసీ బాలమల్లేష్, శంషాబాద్ జడ్పీటీసీ సతీష్, సరూర్‌నగర్ జడ్పీటీసీ జిలెల్ల నరేందర్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎంపీపీ ఐలయ్య, పెద్దేముల్ జడ్పీటీసీ సర్వపమల్లేష్, దారూర్ జడ్పీటీసీ రాములు, డీసీఎంఎస్ చైర్మేన్ శ్రవణ్‌గౌడ్, గండీడ్ ఎంపీపీ శాంతి, ఎల్బీనగర్ జడ్పీటీసీ నరేందర్‌రెడ్డిలు ఆందోళన చేశారు.

రోడ్లను బాగు చేయండి..

ఉమ్మడి జిల్లాలో అధిక చోట్ల అధ్వానంగా మారిన రోడ్లను బాగుచేయించాలని సభ్యులు కోరారు. నవాబుపేట-యాపూర్ రోడ్డ కోసం నిధులు మంజూరై 2 సంవత్సరాలు గడుస్తుంది. ఇప్పటి వరకు రోడ్డ నిర్మాణం జరగలేదని జడ్పీటీసీ రాంరెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కీసర మండలంలో రోడ్డ ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని డివైడర్ ఏర్పాటు చేయాలని సభ్యురాలు రమాదేవి కోరారు. పరిగి రోడ్డ ఏమైందని వికారాబాద్ కోఆప్టెడ్ సభ్యుడు ప్రశ్నించారు. హైదరాబాద్ నుంచి బీజాపూర్ రోడ్డుపై గుంతలు ఏర్పడి ప్రమాదాలు నెలకొంటున్నాయని, వికారాబాద్‌లోని రిక్షా కాలనీలో రోడ్డ వేయించాలని కోరారు.

● వేలాడుతున్న వైర్లను సరిచేయండి

వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేయాలని సభ్యులు కోరారు. చేవెళ్ల విద్యుత్ సబ్‌స్టేషన్‌లో డీఈ పోస్టు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య మంత్రిని కోరారు. చేవెళ్లకు మంజూరైన డీఈ పోస్టును ఇబ్రహీంబాగ్‌కు తరలించారని ఆరోపించారు. పరిగిలో రోజుకు పది సార్లు కరెంట్ వచ్చిపోతుందని,పట్టపగలు వెలుగుతున్న వీది దీపాలను ఆర్పాలని తెలిపారు. నాగిరెడ్డిగూడలో ఓల్జేజీ సమస్య తీర్చాలని గత కొన్నాళ్లుగా అధికారులకు తెలిపినా పట్టించుకోవటం లేదని జడ్పీటీసీ ఆరోపించారు. గండిపేట మండలంలో ఇనుప స్థంభాలు ఉన్నాయని దీంతో వర్షం పడినప్పుడు షాక్ కొడుతుందని, వెంటనే ఇనుక స్థంభాలను తొలగించాలని కోరారు.

● ఆసుపత్రుల కోసం తీర్మానం చేయండి...

జడ్పీ సమావేశంలో ఆసక్తికరమైన పరిణామం చోటు చేసుకుంది. వైద్య, ఆరోగ్యశాఖపై జరిగిన సమీక్షలో అనూహ్యంగా మేడ్చల్ జిల్లా వైద్య, ఆర్యోగ్యశాఖ అధికారి దాస్యనాయక్ అనూహ్యంగా ఓ ప్రతిపాదన చేశారు. మేడ్చల్ జిల్లాలో వైద్య సదుపాయాలు అంతంత మాత్రంగానే ఉన్నాయని, జిల్లా జనాభాకు సరిపడా ప్రభుత్వ ఆసుపత్రులు లేవని వీటిపై సభలో తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలని ఆయన ప్రజా ప్రతినిధులను వేడుకున్నారు. దయచేసి మంత్రిగారూ... ఇతర ప్రజా ప్రతినిధులు మా జిల్లాపై దృష్టిపెట్టాలని కోరారు. జనాభాకు సరిపడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు లేవని దీనిపై ప్రజా ప్రతినిధులు దృష్టిపెట్టాలని కోరారు. మేడ్చల్ జిల్లాలో 25లక్షలకుపైగా జనాభా ఉన్నారని కేవలం ప్రస్తుతం 18 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మాత్రమే పనిచేస్తున్నాయని ఇటీవలే 17 అర్బన్ పీహెచ్‌సీలు మంజూరయ్యాయని ఇవి కాక మరో 35 ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మంజూరు చేసే బాధ్యత ప్రజా ప్రతినిధులు తీసుకోవాలన్నారు. సాధారణంగా జడ్పీ సమావేశాల్లో జిల్లా స్థాయిలో నిర్ణయాలు తీసుకోలేని అంశాలు అయితే సభ్యులు తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపుతారు. కానీ అధికారే ప్రజలకు ఉపయోగపడే మంచి పనిపై చొరవ తీసుకుని ప్రతిపాదన చేసి పంపాలని జడ్పీ సభ్యులను కోరడం గమనార్హం. సానుకూలంగా స్పందించిన మంత్రి మహేందర్‌రెడ్డి మేడ్చల్‌తో పాటు రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో కూడా ఎక్కడెక్కడ ప్రభుత్వ ఆసుపత్రుల అవసరమో అధ్యాయనం చేసిన ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు.

● సబ్‌కలెక్టర్‌పై సభ్యుల గుస్సా..

వికారాబాద్ సబ్ కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పనితీరుపై కొందరు సభ్యులో ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేపట్టే రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు ఇసుక, కంకర తరలింపుపై తరుచూ ఆంక్షలు విధిస్తున్నారని ఇలా అయితే ప్రభుత్వ పథకాలు ఎలా ముందుకు వెళతాయని సభ్యులు ప్రశ్నించారు. సమావేశంలో ఇసుక కొరతంగా అభివృద్ధి పనులు ఆగిపోతున్నాయని ఇసుక కోసం ప్రభుత్వానికి డీడీలు చెల్లించినా కూడా ఇసుక ఇవ్వడం లేదని సభ్యులు వాపోయారు. మా ఇంటికి ఏమైనా ఇసుక అడుగుతున్నామా? ప్రభుత్వ పనులకే ఇవ్వకుంటే ఎలా అని వారు ప్రశ్నించారు. ఈ విషయం తన దృష్టికి వచ్చిందని సబ్ కలెక్టర్ నోటీసులు ఎలా ఇస్తారని మంత్రి మహేందర్‌రెడ్డి పక్కనే ఉన్న కలెక్టర్ దివ్యను అడిగారు. ప్రభుత్వ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక సరఫరా చేస్తున్నామని ఈ విషయంలో ఏం జరిగిందో తాను తెలుసుకుంటానని సమాధానమిచ్చారు.

మిషన్ భగీరథ పనుల పరిశీలన

కందుకూరు: మిషన్ భగీరథ పథక పనులను ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పులిమామిడి గ్రామ పంచాయితీ అనుబంధ గ్రామం ధన్నారంలో 5వందల మీటర్ల రోడ్డు పనులకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తున్నట్లు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మినర్సింహ్మారెడ్డి, అంజయ్యగౌడ్, బిక్షపతి, రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లేష్, సర్పంచ్‌లు యాదయ్య, అంజయ్య పాల్గొన్నారు.



డంపింగ్ యార్డు ఏర్పాటయ్యేనా?

- రోడ్లపై పేరుకుపోతున్న చెత్త కుప్పలు
- పట్టించుకోని పాలకులు, అధికారులు



రోడ్డు పక్కనే పేరుకుపోయిన చెత్త

మహేశ్వరం: గ్రామాలన్ని పచ్చదనం పరిశుభ్రతతో ఉండేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సరికొత్త పథకాలను ప్రవేశపెట్టింది. స్వచ్ఛభారత్ పేరిట ప్రధాని మోదీ స్వయంగా వీధులను శుభ్రం చేయడానికి చీపురు పట్టి రోడ్లను శుభ్రంచేసినా గ్రామాల్లో మాత్రం ఎక్కడి చెత్త అక్కడే ఉండడంతో పాటు మురుగునీరు నిండుకుండల్లా దర్శనమివ్వడం ప్రభుత్వ లక్ష్యాలను నిర్వీర్యం చేస్తున్నాయనడంలో అతిశయోక్తి లేదు. మండలంలో 23 గ్రామపంచాయితీలుండగా వాటికితోడు మరో 28 అనుబంద గ్రామాలున్నాయి. గ్రామాల పరిసరాల పరిశుభ్రతకు ప్రభుత్వం లక్షల రూపాయలను మంజూ రు చేస్తున్నప్పటికి సంబంధిత పంచాయితీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో గ్రామాలు చెత్తకుండీల్లా మారుతున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సంవత్సరంలో గ్రామాలాభివృద్ధికి ఖర్చుచేసే నిధుల్లో 30 శాతం నిధులు శానిటేషన్ కోసం ఖర్చు చేయడానికి గ్రామ పంచాయితీలకు వీలుంటుంది. అయితే సర్పంచులు, కార్యదర్శుల కుమ్ము కై శానిటేషన్ పేరుతో ప్రజాధనాన్ని వారి సొంత ఖాతాల్లోకి మళ్లించుకుంటున్నారనే ఆరోపణలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. గ్రామాల్లో బోనాలు, ఏదైనా ప్రభుత్వ సమావేశాలున్నప్పుడు తప్ప మరెప్పుడు కూడా గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్‌ను వాడడం లేదు. ఫినాయిల్, బ్లీచింగ్ పౌడర్‌ను సరఫరాచేసే కాంట్రక్టర్, సర్పంచ్, పంచాయితీ కార్యదర్శులు కుమ్మక్కై శానిటేషన్ నిధుల పేరుతో బిల్లులు తయారు చేసి దండుకుంటున్నారే తప్ప గ్రామాల పరిశుభ్రతకు పాటుపడడంలేదనే విమర్శలు సర్వత్ర వ్యక్తమవుతున్నా యి. గ్రామాల్లో కొద్దిపాటి వర్షాలు పడుతుండడంతో మండలంలోని చాలా గ్రామాల్లో చెత్తాచెదారం పేరుకుపోయి వీధులన్ని మురుగుతో దర్శనమిస్తు న్నా వాటిని తొలగించడం లో కార్యదర్శులు, సర్పంచులు విఫలమవుతున్నా రు. ఇప్పటికైనా సంబందిత ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల్లో పడకేసిన పారిశుధ్యాన్ని కదిలించేందుకు పంచాయితీ కార్యదర్శులు, సర్పంచులను చొరవ చూపాల్సిన అవసరమెంతైనా ఉంది. మండల కేంద్రంతో పాటు ప్రతి గ్రామంలో డంపింగ్‌యార్డులు ఏర్పాటుచేయాలని ప్రభుత్వం హామీలు ఇచ్చిందే తప్ప ఆచరణలో అమలు చేయకపోవడంతో గ్రామాల్లో చెత్త కుప్పలు పేరుకుపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు శ్రద్ధ వహించి గ్రామాల్లో డంపింగ్‌యార్డులు ఏర్పాటు చేయాలి. లేని పక్షంలో ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ లక్ష్యం ప్రకటనలకే పరిమితవ్వడం ఖాయమనే విమర్శలు నిజంకాక తప్పదు.

వ్యాధులు బారిన పడే ప్రమాదముంది..



గ్రామాల్లో ఎక్కడ చూసినా మురుగు కాలువలు, చెత్త కుప్పలు దర్శనమివ్వడంతో గ్రామాల్లోకి వెళ్లాలంటేనా భయంగా ఉంది. ఎన్నికల ముందు నాయకులు గ్రామాలను సంపూర్ణంగా అభివృద్ధి చేస్తామని చెప్పి సంవత్సరాలు గడిచిన కనీసం చెత్త డంపింగ్‌యార్డులు ఏర్పాటు చేయలేకపోయారు. దీంతో ఇబ్బందులు పడాల్సివస్తుంది.

ఎ.మహేష్, విద్యార్థి నాయకుడు

వ్యాధులు బారిన పడే ప్రమాదముంది..



డంపింగ్‌యార్డు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, పాలకులు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడంలేదు. గ్రామాల్లో రోజు రోజుకు చెత్త కుప్పలు ఎక్కువై చిన్నపటి వర్షాలు కురిసినా ఆ చెత్త నుంచి వెలువడే దుర్వాసన మూలంగా పలు రకాల వ్యాధులు సంబవించే ప్రమాదం ఉంది.

- రవికుమార్,సీపీఎం మండల కార్యదర్శి

ఇంటింటికి తాగునీరు అందించడమే లక్ష్యం

- త్వరలో మిషన్ భగీరథ పైలాన్ ఆవిష్కరణ
- మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

మహేశ్వరం: మూడేళ్ళ కాలంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు నియోజకవర్గం అభివృద్ధిపై శనివారం ఆంధ్రజ్యోతితో తీగల కృష్ణారెడ్డి మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేని విధంగా తెలంగాణ సర్కార్ మూడేళ్ళలో ఎన్నో సంక్షేమ పథకాలను చేపట్టిందన్నారు. అందులో భాగంగా షాదీముభారక్, కల్యాణలక్ష్మి, డబుల్‌బెడ్‌రూం, మిషన్‌కాకతీయ, 24 గంటల విద్యుత్, రైతులకు రుణమాఫీ, ఉచితంగా ఎరువులు, విత్తనాలు, ఒంటరి మహిళలకు ఆసరా పెన్షన్లు, గొర్రెల పెంపకం, గర్భిణీలు, బాలింతలకు కేసీఆర్ కిట్స్ వంటి పథకాలను ప్రవేశపెట్టి కోట్లాది ప్రజల మన్ననలు పొందడమే కాకుండా యావత్తు భారత దేశంలోని పలు రాష్ట్రాల ముఖ్యమంత్రుల ప్రశంసలు పొందుతున్న ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కిందన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మూడు మండలాల్లో రూ.41 కోట్ల నిధులతో పంచాయితీరాజ్ రోడ్లు, రూ.9కోట్లతో మార్కెట్ యార్డు గోడౌన్‌లు, 69 చెరువుల్లో మిషన్‌భగీరథ కింద రూ.34కోట్ల వ్యయంతో చెరువుల ఆధునీకరణ, రూ.20వేల కోట్లతో పార్మాసిటి పనులు, రూ.12 కోట్ల వ్యయంతో జూనియర్ కళాశాలలు, మోడల్‌స్కూల్ భవనాలను ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యంగా మీర్‌ఖాన్‌పేట గ్రామంలో రూ.89 కోట్ల వ్యయంతో 24 గంటల విద్యుత్ సరఫరా కోసం పవర్‌గ్రిడ్ పనుల ప్రారంభం, డబుల్ బెడ్‌రూం ఇండ్ల కోసం మహేశ్వరం మండలంలో ఘట్టుపల్లి, మంఖాల్, మన్సాన్‌ల్లి, తుమ్మలూరు, కందుకూరు మండలంలో బేగంపేట, కందుకూరు, సరూర్‌నగర్‌లో జిల్లెలగూడ, మీర్‌పేట, మల్లాపూర్ గ్రామల్లో భూముల పరిశీలన చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు రూ.150కోట్లతో ముచ్చర్లలో ఇప్పటికే పనులు ప్రారంభించినట్లు తెలిపారు. వాటర్‌గ్రిడ్‌లో భాగం గా కందుకూరు, మహేశ్వరం మండలాల్లో ఓహెచ్‌ఎస్ఆర్ ట్యాంకులు ఏర్పాటు చేసేందుకు రెండు మండలాలకు రూ.5 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. ట్యాంకుల నిర్మాణ పనులు అన్ని గ్రామాల్లో చురుకుగా సాగుతున్నాయన్నారు. అంతే కాకుండా మిషన్ భగీరథ ద్వారా నీరందించేందుకు మహేశ్వరం గేటు వద్ద నిర్మించిన పైలాన్‌ను మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా త్వరలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. రాను న్న రెండేళ్ళలో మహేశ్వరం నియోజకవర్గాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు మహేశ్వరాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని అందుకోసం ముఖ్యమంత్రిని కలిసి ఎన్ని నిధులైనా తేవడానికి వెనకాడబోనన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో టీఆర్ఎస్‌ను ఎదురులేని శక్తిగా తయారు చేయనున్నట్లు అందుకోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేయాల్సిన అవసరముందుని ఆయన సూచించారు.



ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

'కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి'

కందుకూరు: ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంధ సంస్థలకు అప్పచెప్పే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సీఐటీయూ మండల కార్యదర్శి భాస్కర్, రవికుమార్, బంజారసేన రాష్ట్ర అధ్యక్షుడు జె.ప్రవీణ్‌నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆర్డీవో రవీందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం బిల్లులను సకాలంలో చెల్లించకున్న మధ్యాహ్న బోజన ఫథకాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ ఫథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పచెప్పితే వారికి తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం పునరాలోచించి కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జంగయ్య, విమలమ్మ, రాణి,లక్ష్మమ్మ, భాగమ్మ, మంజుల, అంజమ్మ, పద్మమ్మ, యాదమ్మ, కళమ్మ, జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

వెండికొండ సిద్దేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



శ్రీ వెండికొండసిద్దేశ్వరస్వామి దేవాలయం, ఇన్‌సెట్‌లో మూలవిరాట్

శంషాబాద్: మండల కేంద్రంలోని శ్రీ వెండికొండ సిద్దేశ్వరస్వామి(సిద్దుల గుట్ట) బ్రహోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ నెల 19 నుంచి మూడు రోజుల పాటు జరుగనున్న ఉత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం శంషాబాద్ సిద్దప్పరోడ్డులోని బసవేశ్వరస్వామి దేవాలయం నుంచి దేవాలయం గర్బగుడిలో ప్రతిష్టించే మూలవిరాట్ (సిద్దేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాన్ని) సేవతో ఊరేగింపుగా రథంలో తీసుకెళ్లారు. రథం ఎదుట భక్తులు భజనలు చేశారు. ప్రతియేడు శ్రావణ మాసంలో జరిగే బ్రహోత్సవాలకు వేల సంఖ్యలో భక్తులు వస్తున్నందున దేవాలయంలో విస్తృతమైన ఏర్పాట్లను చేసినట్టు పంచాయతీ కార్యాలయం తెలిపింది. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సర్పంచ్ సిద్దేశ్వర్, పంచాయతీ కార్యవర్గం కోరారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

శంషాబాద్: మండల కేంద్రంలోని రాళ్లగూడ బస్తీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సత్య సాయి సేవా సమితి సభ్యులు శనివారం ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సమితి సభ్యులు రామన్న, పలువురు సభ్యులు హెచ్‌ఎం. ఈమాన్యూల్ పాల్గొన్నారు.



నోటుపుస్తకాలు పంపిణీ చేస్తున్న సభ్యులు

ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి రైతుల వినతి

శంషాబాద్‌రూరల్: రైతుల భూములను రైతులకు ఇప్పించాలని శనివారం టీపీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఘన్సీమియాగూడ రైతులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కొందరు రైతులను మోసం చేసి తక్కువ ధరలకు భూములు కొనుగోలు చేసి ఎక్కువ ధరలకు గోల్డ్‌స్టోన్ ప్రసాద్‌కు అమ్మి బ్రోకర్లు కోట్లాది రుపాయలు సొమ్ము చేసుకున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. రైతుల భూములు రైతులకు ఇప్పించే విధంగా కృషి చేయాలని రైతులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరారు. దీనికి స్పందించిన ఆయన రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మహేందర్‌రెడ్డి, రామునాయక్, తదితరులు ఉన్నారు.



ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న రైతులు

'దివ్యాంగులతో తల్లిదండ్రులు ప్రేమగా మెలగాలి'

కేశంపేట: తల్లిదండ్రులు దివ్యాంగుల పట్ల ప్రేమగా మెలగాలని ఎడ్యుకేషన్, స్పీచ్ స్పెషలిస్టు కవితా, సురక్షితలు సూచించారు. మండల కేంద్రంలోని మానసిక బాలల వికాస కేంద్రంలో శనివారం దివ్యాంగుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన కవితా, సురక్షితలు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలు కల్పిస్తుందని వాటిని ఉపయోగించుకోవాలని తెలిపారు. నడకరాని వారికి కండరాల పటిష్ఠత కోసం తరచు ఫిజియోథెరపి నిర్వహిస్తున్నట్లు వివరించారు. మాటలు రాని వారికి స్పీచ్ థెరఫి ద్వారా మాటలు నేర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం భగవంతు, సీపీఆర్ మంజుల, సీసీ నర్సింహ్మా, సీఆర్‌పీ వసంతలు తదితరులు పాల్గొన్నారు.



గ్రామాభివృద్ధికి కృషి

ఎన్.చంద్రశేఖర్

ఎంపీటీసీల సంఘం మండలాధ్యక్షుడు

చౌదరిగూడ: గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో స్థానిక గ్రామ పంచాయతీలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. జాకారం, చేగిరెడ్డిఘనపూర్ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎంపీటీసీ చంద్రశేఖర్‌తో ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ..

ప్ర: మూడు సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి పనులు చేశారు?

జ: జాకారం, మల్కాపహాడ్‌తండాల్లో పాఠశాలలకు జనరల్ ఫండ్ నిధులు రూ.3లక్షల రూపాయలతో ప్రహరీ నిర్మించాను.

ప్ర: తాగునీటి సమస్య ఉందా?

జ: తండాల్లో సమస్య ఉంది. ప్రభుత్వం నిధులు కేటాయించి సమస్యను తీర్చాలి. అలాగే తండాలకు బీటీ రోడ్డు సౌకర్యం కల్పించాలి.

ప్ర: గ్రామాభివృద్ధికి ఏ విధంగా కృషి చేస్తున్నారు?

జ: ఎమ్మెల్సీ నిధుల నుంచి గ్రామంలో సీసీ రోడ్లు, మురుగుకాల్వలను నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. నిధులు కేటాయించేందుకు ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. నిధులు రాగానే పనులు ప్రారంభిస్తాం.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

కేశంపేట: తొమ్మిదిరేకుల గ్రామానికి చెందిన నరేందర్‌రెడ్డికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన చెక్కును శనివారం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తన క్యాంపు కార్యాలయంలో బాధితుడికి అందజేశారు. నరేందర్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 38వేల చెక్కును అందించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు లక్ష్మీనారాయణగౌడ్, జమాల్‌ఖాన్ తదితరలున్నారు.

'భూ సమస్యలను పరిష్కరిస్తాం'

నందిగామ: మండలంలోని భూ సమస్యలను పరిష్కరిస్తామని తహసీల్దార్ రాంచందర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని వీర్లపల్లి గ్రామంలో తహసీల్దార్ ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ సదస్సును నిర్వహించారు. గ్రామానికి చెందిన సర్వే నెం.1 నుంచి 579లో గల భూముల వివరాలను రైతులకు చదివి వినిపించారు. ఏమైనా తప్పులు ఉంటే సరిచేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుధసుధాకర్‌గౌడ్, ఎంపీటీసీ చంద్రశేఖర్‌గౌడ్, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, వీఆర్వో మనోహర్‌రెడ్డి, ఉప సర్పంచ్ సాజిదాబేగం, వార్డు సభ్యులు నర్సింలు, శ్రీశైలం, నాయకులు సుధాకర్‌గౌడ్, అన్వర్, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మార్చి నాటికి.. ఇంటింటికీ తాగునీరు



వాటర్‌ట్యాంక్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

● ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్: నియోజకవర్గంలో వచ్చే మార్చి నాటికి ఇంటింటికీ శుద్ధమైన తాగునీటిని అందిస్తామని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ హామీ ఇచ్చారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని దూసకల్, వెల్జర్ల, గంట్లవెల్లి, శేరిగూడ, బూర్గుల గ్రామాల్లో కోటి 56 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన 14 వాటర్‌ట్యాంకులకు శనివారం ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏ గ్రామానికి వెళ్లినా తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి సమస్యను పరిష్కరించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అమలు పరుస్తున్న మిషన్ భగీరథ పనులను వేగవంతం చేస్తున్నామని వివరించారు. ట్యాంకుల నిర్మాణం, పైప్‌లైన్‌ల ఏర్పాటును వేగవంతం చేస్తూ వచ్చే మార్చినాటికి ఇంటింటికీ తాగునీటిని అందించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ ఛైర్మన్ లింగారం యాదమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు అరుణ, సర్పంచులు చాట్ల జగదీశ్వర్, బాలమణి, బొమ్ము జ్యోతి, కావలి లలిత, బూర్గుల సుమన, ఎంపీటీసీ సభ్యుడు వాడ్యాల నర్సింహ్మారెడ్డి, ఎంపీడీవో రాజేశ్వరి, ఆర్‌డబ్ల్యుఎస్ డిప్యూటీ విజయశ్రీ, ఏఈ ప్రీతి, టీఆర్‌ఎస్ నాయకులు అందెబాబయ్య, సూర్యప్రకాశ్, లింగారం పెంటయ్య, పి.వెంకట్‌రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, మల్లేష్, జనార్దన్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, రంగయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజలు పోలీసులకు సహకరించాలి'

నందిగామ: శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని రూరల్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్ తెలిపారు. రాబోయే వినాయకచవితి, బక్రీద్ పండుగలు ఒకేసారి వస్తున్న నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. శుక్రవారం రాత్రి నందిగామ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి అధ్యక్షతన గణేష్, బక్రీద్ ఉత్సవ కమిటీ సభ్యులతో శాంతి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ముకృష్ణ, ఉపసర్పంచ్ ఈటె గణేష్, నాయకులు దారసురేష్, కిష్టయ్య, దేపల్లి శంకరయ్యగౌడ్, వార్డుసభ్యులు లింగం, సతీష్, మల్లేష్, యాదయ్య, వెంకట్‌రెడ్డి, సుబ్బు, యువజన సంఘాల సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ మధుసూదన్

వర్గీకరణకు వెంటనే చట్టబద్ధత కల్పించాలి

● టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు రాములు

కొత్తూర్: ఎస్సీ వర్గీకరణకు కేంద్ర ప్రభుత్వం వెంటనే చట్టబద్ధత కల్పించాలని టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాములు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అదేవిధంగా కేంద్రం ఎన్నికల ముందు ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని హామీనిచ్చి నేడు కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్గీకరణకు చట్టబద్దతపై వెంటనే నిర్ణయం తీసుకోవాలని, లేకపోతే ఉద్యమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బాల్‌రాజ్, జిల్లా నాయకుడు జంగయ్య, నాయకులు కర్రోల సురేందర్, బాల్‌రాజ్, మహిళ జిల్లా అధికార ప్రతినిధి పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

'విద్యలో బాలికలు ముందుండాలి'

కొందుర్గు: విద్యలో బాలికలు ముందుండాలని తహసీల్దార్ ప్రమీలరాణి అన్నారు. జిల్లేడ్-చౌదరిగూడ మండల పరిధిలోని లాల్‌పహాడ్‌లో ఉన్న కొందుర్గు కేజీబీవీ పాఠశాలను శనివారం కొందుర్గు మండల పరిధిలోని రాంచంద్రాపూర్‌లో తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం 6, 7 తరగతులతో కేజీబీవీని కొనసాగిస్తామన్నారు. ఆడపిల్లలం అనే భావన మర్చిపోయి అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. కార్యక్రమంలో సీఎంవో రాఘవేంద్రచారి, ఎంపీడీవో యాదయ్య, ఎంఈవో కిష్టారెడ్డి, సర్పంచ్ రాజారామేశ్వర్‌రెడ్డి, ఉప సర్పంచ్ రెడ్డి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ ప్రమీలరాణి



లూయిస్ జాకస్‌కు నివాళులర్పిస్తున్న ఫొటోగ్రాఫర్లు

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

షాద్‌నగర్ అర్బన్: షాద్‌నగర్ ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి ముఖ్యకూడలిలో ఫొటోగ్రఫీ సృష్టికర్త లూయిస్‌జాకస్‌మండే డాగ్లురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాలానగర్ మండలం బోడజానంపేట గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ ఆనంద్ రోడ్డుప్రమాదంలో మృతి చెందగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన కుటుంబానికి రూ. 50వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు హరికృష్ణ, రవికుమార్, రాఘవేందర్‌గౌడ్, భరత్‌కుమార్, శ్రీశైలం, నూరోద్దిన్, మొయినోద్దీన్, పవన్, శేఖర్‌గౌడ్, మహేందర్, ప్రసాద్, ఖలీం పాల్గొన్నారు.

'పార్టీలకతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి'



పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కొత్తూర్: పార్టీలకఅతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. మండల పరిధిలోని శేరిగూడ బద్రాయపల్లి గ్రామంలో 12 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామాలభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. సీడీపీ నిధుల ద్వారా 12లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు సర్పంచ్ సత్యానారాయణ, ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మె అజయ్, ఆంజనేయులు, మన్నె కోటప్ప, నర్సింహ్మా, శేఖర్ పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

కేశంపేట: చిన్నారుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని టీఆర్‌ఎస్ మండలశాఖ అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి సూచించారు. సంగెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం విద్యార్థులకు మిజిల్స్, రుబెల్లా టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రాణాంతక వ్యాధుల నివారణకు ప్రభుత్వం ఉచితంగా ఎమ్మార్ టీకాలను వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

షాద్‌నగర్ అర్బన్: షాద్‌నగర్ పట్టణానికి చెందిన వ్యాపారవేత్త పలబట్ల శివకుమార్ పేద విద్యార్థి చదువుకై రూ. 10వేల ఆర్థిక సహాయం శనివారం అందజేశారు. పట్టణానికి చెందిన కె.శ్రీవాణి విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుకుంటుంది. పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన శ్రీవాణి ఆర్థిక కారణాలతో ఇబ్బందులు పడుతుందని తెలుసుకున్న దాత శివకుమార్ ఆమె చదువుకై ఆర్థిక సహాయం అందించినట్లు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విశ్వనాథ్, విద్యార్థి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనర్సింహస్వామి ఉత్సవాలు

కేశంపేట: సంతాపూర్ అటవీ ప్రాంతంలో ఉన్న పానకాల లక్ష్మీనర్సింహ్మాస్వామి ఉత్సవాలు శనివారం వైభవంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అంజయ్య ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలను చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, జడ్పీటీసీ పల్లె నర్సింగ్‌రావు ఉత్సవాలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నర్సింహ్మారెడ్డి, నర్సింహ్మాయాదవ్, కుమారస్వామి, కృష్ణ, భాస్కర్, సాయిలు, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

షాద్‌నగర్ టౌన్: షాద్‌నగర్ గ్రేడ్-1 శాఖ గ్రంథాలయానికి పాలమూరు జిల్లాకు చెందిన పలువురు కవులు శనివారం పుస్తకాలను అందజేశారు. సాహితీ కళాభారతి ఆధ్వర్యంలో చేపట్టిన పుస్తకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా పాలమూరుకు చెందిన కవి కపిలవాయి లింగమూర్తి రచించిన 41 పుస్తకాలను, హైదరాబాద్‌కు చెందిన కవి డాక్టర్ మోహన్‌రావు ఆరు పుస్తకాలను, డాక్టర్ విజయ్‌కుమార్ 150 పుస్తకాలను పలువురు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ కమిటీ ఛైర్మన్ లక్ష్మీనర్సింహ్మారెడ్డి, సభ్యులు శంకర్, జాంగారి నర్సింహ్మా, సుధాకర్, నరేష్, సాహితీకళాభారతి సభ్యులు హరీష్‌శర్మ, లైబ్రేరియన్ జానకిరాములు తదితరులు పాల్గొన్నారు.



పట్టణ శివారులోని చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం భక్తులు భక్తిశ్రద్ధలతో పల్లకి సేవా కార్యక్రమాన్ని చేపట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమంలో భాగంగా పట్టణానికి చెందిన వ్యాపారవేత్త నాగిళ్ల గోపాల్‌గుప్త, వేణమ్మ దంపతుల ఆర్థిక సహకారంతో అన్నదానం చేశారు. - షాద్‌నగర్‌టౌన్

కేసీఆర్ హామీ నెరవేరేనా..?

- మేడ్చల్ నియోజకవర్గంలోని చెరువులకు గోదావరి జలాలు..
- 75 వేల ఎకరాలకు సాగునీరందస్తాం
- గ్రామసభల్లో రైతులకు హామీలిచ్చిన సీఎం


శామీర్‌పేట పెద్ద చెరువు

శామీర్‌పేట : సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలయ్యేనా, నిజంగా ఆ చెరువుల్లోకి గోదావరి జలాలు వచ్చి మహర్దశ పట్టెనా అని అన్నదాతలు అంటున్నారు. సీఎం కేసీఆర్ నిజంగా పట్టువదలని విక్రమార్కుడిలా హామీని నిలబెట్టుకోవాలనే తపనతో పాములపర్తి రిజర్వాయర్ ప్రాజెక్టు నుంచి గోదావరి జలాలను శామీర్‌పేట పెద్ద చెరువులోకి మళ్లిస్తే మండలంలోని భూములు సస్యశ్యామలమవుతాయని, అంతకంటే గొప్ప మహర్దశ ఎంకేముంటుందని రైతులు అభిప్రాయ పడుతున్నారు. శామీర్‌పేట పెద్ద చెరువులోకి గోదావరి నది నుంచి సాగు జలాలు వస్తాయని, మా ప్రాంతంలో పడావులుగా వున్న ఆయకట్టు, ఇతర భూములు సస్యశ్యామలమై నిరులు పండుతాయని 60 ఏళ్లగా మండల రైతులు ఎంతో ఆశగా ఎదిరి, ఎదురుచూస్తున్నారు. గోదావరి నది సాగు జలాలను సుజల స్రవంతి పథకం కింద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా శామీర్‌పేట పెద్ద చెరువులోకి గోదావరి జలాలను తీసుకువచ్చి మండల ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తాం, శాశ్వతంగా కరువును నివారిస్తామని రాష్ట్ర పాలకులు 60 ఏళ్లగా చెపుతున్నారే తప్ప దాన్ని ఆచరణలో మాత్రం పెట్టడం లేదని మండల రైతులు విమర్శిస్తున్నారు. మండల ప్రాంత రైతులు ఏళ్ల తరబడి వర్షాధారం పైనే ఆధారపడుతూ సరైన పంటలను పండించలేక కరువుతో అల్లాడుతూ ఆందోళన చెందుతున్నారు.

ఎదురుచూపులు

60 ఏళ్లుగా ఎదురుచూపులు..



పాలకులు గోదావరి నది జలాలను శామీర్‌పేట పెద్ద చెరువులోకి మళ్లించి నింపుతారని 60 ఏళ్లగా ఎదురుచూస్తున్నాం. మండల ప్రాంత రైతులకు సాగునీటి వనరులు లేక వరాధారం పైనే ఆధారపడి పంటలను పండిస్తున్నాం. సరైన వర్షాలు కురవక పోతే దిక్కు తోచని దుస్థితిలో కరువుతో అల్లాడి పోతున్నాం.

- శామీర్‌పేట, రైతు వంగ సాయిరెడ్డి

గోదావరి జలాలను మళ్లించాలి



వచ్చే ఏడు నుంచి శామీర్‌పేట మండలంలోని అన్ని చెరువుల్లోకి గోదావరి నది జలాలను మళ్లించి పంట పొలాలను సస్యశ్యామలం చేసి, సీఎం కేసీఆర్ మండల గ్రామ సభల్లో రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి. హామీలను విస్మరించకుండా సీఎం కేసీఆర్ సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలి.

- సింగం అంజనేయులు, శామీర్‌పేట మండల రైతు సంఘం అధ్యక్షుడు

పెద్ద చెరువుకు వర్షాధారమే..

ఈ పెద్ద చెరువులోకి నీరు రావాలంటే కేవలం వర్షధారమే దిక్కుగా ఉంది. ఆయకట్టు రైతులకు నీటి వనరులు లేవు. ఆయకట్టు పొలాల్లో బోరు బావులను తవ్వించినా నీరు పడడం లేదు. వర్షాధారం నీరు మాత్రమే మండల ప్రాంత రైతులకు దిక్కుగా ఉంది. వర్షం నీటి వరదలతోనే ఈ చెరువులోకి నీరొస్తుంది. ఇతర నీటి వనరులు లేక శామీర్‌పేట పెద్ద చెరువు ఏళ్ల తరబడి ఎడారిగా తలపిస్తుండంతో ఆయకట్టు రైతు దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.

శామీర్‌పేట చెరువు జిల్లాలోనే పెద్దది

సరైన వర్షాలు కురవక నేడు శామీర్‌పేట పెద్ద చెరువు తేలిన రాళ్లతో దర్శనమిస్తోందని. సాగు నీటి వనరులు లేక ఆ ప్రాంత రైతులు కరువుతో ఆందోళన చెందుతున్నారు. మండల కేంద్రం శామీర్‌పేటలో రాజీవ్ రహదారికి ఆనుకుని పెద్ద చెరువు ఉంది. ఈ చెరువు పేరును 1978లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి జవహర్ సరస్సు(చెరువు)గా నామకరణ చేశారు. అప్పట్లో ఈ చెరువు కట్టపై ఆ సీఎం కాస్తా పర్యాటక కేంద్రంగా కూడా అభివృద్ధి పనులను చేపట్టారు. ఈ పెద్ద చెరువులోకి నది సాగు నీటి వనరులు లేక, వర్షం నీరు రాక ప్రస్తుతం ఈ పెద్ద చెరువు రాళ్ళు, రప్పలతో దర్శనమిస్తోంది.

శిఖం సామర్థ్యం 1200 ఎకరాల విస్తీర్ణం

శామీర్‌పేట పెద్ద చెరువు నీటితో నిండే శిఖం (ఎఫ్‌టీఎల్) ఏరియా సామర్థ్యం (కెపాసిటీ) దాదాపు 1200 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఈ చెరువు నీటి లోతు 33 పీట్లు సామర్థ్యం కలిగి ఉంది. దీంతో ఇంత పెద్ద చెరువు నీటితో నిండుగా నిండి చెరువు కట్ట(బండ) తెగిపోయే ప్రమాదం లేదు. కాగ చెరువులో ఎన్ని నీళ్ల వచ్చాయని తెలవడానికి కొలమానంగా ఏడు గజాల గుండు ఉంది. ఈ గుండు మునిగేలా నీరు వస్తే ఈ చెరువు పూర్తిగా నీటితో నిండినట్లే, దాంతో రెండు సీజన్లకు గాను ఖరీఫ్, రబీలకు ఆయకట్టు కింద రైతులకు పంటలు సాగవుతాయి.

ఆయకట్టు సాగు 2600 ఎకరాలు

ఈ పెద్ద చెరువు పూర్తిగా నీటితో నిండితే ఆయకట్టు కింద అధికారికంగా మండలంలోని శామీర్‌పేట, బాబాగూడ, అలియాబాద్, జగ్గంగూడ ప్రాంతల పరిధిలోని రైతులకు చెందిన 2600 ఎకరాల విస్తీర్ణంలో ప్రధాన వరి పంట సాగవుతుంది. ప్రస్తుత 2017లో వర్షాకాలం ఆరంభమై సగం సీజన్ ముగిసినప్పటికీ ఇంత వరకు ఈ పెద్ద చెరువులోకి కేవలం 5శాతం మేరకు మాత్రమే వర్షం నీరు వచ్చి చేరింది. ఈ పరిస్థితిని బట్టి సాగు నీటి వనరులు ఈప్రాంత రైతులకు ఏ మేరకు ఉన్నయో అర్థమవుతోంది.

పెద్ద చెరువులకు మహర్దశ పట్టేనా.?

గోదావరి నది జలాలను తన గజ్వేల్ నియోజకర్గంలోని పాములపర్తిలో ఏర్పాటు చేస్తున్న రిజర్వాయర్ ప్రాజెక్టులోకి మళ్ళించి, అక్కడ నుంచి శామీర్‌పేట పెద్ద చెరువుతో పాటు లక్ష్మాపూర్, లాల్‌గడి మలక్‌పేట పెద్ద చెరువు, అలాగే మేడ్చల్ నియోజకవర్గంలోని అన్ని చెరువుల్లోకి పెద్ద కాలువ ద్వారా మళ్ళించి నింపి 75 వేల ఎకరాలకు సాగు నీరు అందిస్తానని, తన నియోజకవర్గ ప్రాంతం లాగా ఈ ప్రాంతాన్ని కూడా సాగు నీటి జలాలతో సస్యశ్యామలం చేస్తానని ప్రజల హర్షధ్వానాల మధ్య సీఎం కేసీఆర్ బహిరంగంగా ప్రకటిస్తు రైతులకు హామీ ఇచ్చారు. ఈ గోదావరి జలాలను మేడ్చల్ నియోజకవర్గంలోని చెరువుల్లోకి మళ్లించేందుకు అలైన్‌మెంట్ కూడా ఫిక్స్ అయిందని ఆ గ్రామ సభల్లో సీఎం కేసీఆర్ రైతులకు హామిలిచ్చారు.

వ్యవ'సాయం'

- దొరకని కూలీలు.. పెరిగిన ధరలు..
- వ్యవసాయ పనులకు తీవ్ర ఇబ్బందులు
- తలలు పట్టుకుంటున్న రైతులు


యాలాల : పల్లెల్లో వ్యవసాయ సాగు విస్తీర్ణం పెరగడంతో కూలీల రేట్లు రెండింతలకు చేరుకున్నాయి. సన్న, చిన్నకారు రైతులకు పంట చేలల్లో కలుపు తీసేందుకు కూలీలు దొరక్క అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల వర్షాలు కురియడంతో పత్తి, మొక్కజొన్న, పెసర, మినుము పంటలు సాగు చేస్తున్న రైతులకు కలుపు తీసి ఎరువులు వేస్తే పంట పెరిగి దిగుబడులు వచ్చే అవకాశం ఉంటుంది. పంట చేలల్లో కలుపు తీసేందుకు కూలీలు రాకపోవడంతో అన్నదాతలు తలలు పట్టుకుంటున్నారు. ఎంతో ఖరీదైన విత్తనాలు తెచ్చి పంట సాగు చేస్తే కలుపు తీయకుండా ఎరువులు వేస్తే వృధాగా పోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతుల అవసరాన్ని ఆసరాగా తీసుకుని కూలీలు రేట్లను పెంచేశారు. రోజువారీ కూలీ రూ.150లు ఉండగా, పత్తిలో కలుపు తీయడానికి రూ.250లు, వరినాటుకు రూ.250లకు పెంచారు. అడిగిన కూలీ ఇస్తామన్నా కూలీలు రావడం లేదని రైతులు వాపోతున్నారు. యాలాల మండలంలో కూలీల కొరత ఉండటంతో రైతులు ఎకరా పత్తి చేను కలేపు తీయడానికి రూ.2500లకు గుత్తాకు ఇస్తున్నారు. కూలీలు ఎప్పుడైనా వచ్చి పత్తి చేలల్లో కలుపు తీసిపోగానే రైతులు అప్పులు చేసి కూలీలకు నగదు చెల్లిస్తున్నారు.

హరితహారానికి కూలీల కొరత

పల్లెల్లో ప్రభుత్వం చేపట్టిన హరిత హారం కింద మొక్కలు నాటేందుకు కూలీల కొరత ఏర్పడుతోంది. వ్యవసాయ పనులకు పోతే రూ.200ల నుంచి రూ.250లు నగదు చెల్లిస్తుండటంతో గ్రామాల్లోని కూలీలు అందరూ వ్యవసాయ పనులకు వెళతున్నారు. హరితహారంలో కూలీ ఇస్తామని చెప్పినా మొక్కలు నాటేందుకు కూలీలు రావడం లేదు. దీంతో గ్రామాల్లో మొక్కలు నాటే లక్ష్యం చేసేందుకు అధికారులు నానా తిప్పలు పడాల్సి వస్తుంది. గ్రామానికి 40వేల మొక్కలు నాటే లక్ష్యం ఆదిలో ఆగిపోతుందని అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

వ్యవసాయ పనులను ఉపాధిహామీలో చేర్చాలి

గ్రామీణ ప్రాంతాల రైతులు వ్యవసాయ పనులు చేసేందుకు పెరిగిన ధరలను చెల్లించడానికి రైతులు అప్పులు చేయాల్సిన పరిస్థితులు వచ్చాయి. ఉపాధి హామీ పనులు చేయడం వల్లే కూలీల రేట్లు పెరిగిపోయి రైతులు వ్యవసాయం చేసే పరిస్థితులు చేజారిపోతున్నాయి. సన్న, చిన్నకారు రైతుల వ్యవసాయ పులకు వచ్చే మహిళా కూతిలకు జాతీయ ఉపాధి హామీ ఈపథకంలో చేర్చాలని గ్రామీణ ప్రాంత రైతులు కోరుతున్నారు. పంటలు సాగు చేసే రైతులు రసాయన ఎరువులు, కూలీ రేట్లు చెల్లిస్తే చివరి వరకు రైతుకు ఏమీ మిగలడం లేదని వ్యవసాయం చేసే బదులు కూలీ పనులకు వెళ్లడం మేలని రైతులు వాపోతున్నారు.


పత్తిచేనులో కలుపు తీస్తున్న కూలీలు

వ్యవసాయం ఎలా చేయాలి



అడపాదడపా వర్షాలు కురవగానే కూలీలు ధరలు పెంచారు. మేము ఎక్కడి నుంచి డబ్బులు తెచ్చివ్వాలి. ముగ్గురికి ఇచ్చే కూలీని ఇద్దరు కూలీలకు ఇవ్వాల్సి వస్తుంది. కూలీ రేట్లు పెంచినా, పొలాలకు వెళ్లి కూడా పనులు త్వరగా చేయడం లేదు. మేము ఇచ్చే డబ్బులు కలుపు, నాటు, దున్నడానికి సరిపోతున్నాయి.


- అమృతయ్య, రైతు, జక్కేపల్లి

ఉపాధిహామీలో చేర్చాలి



సన్న, చిన్నకారు రైతులు పెట్టుబడులు పెట్టక ఎకరం, రెండు ఎకరాలు ఉంటే బీడుగా వదిలేస్తున్నారు. వ్యవసాయ పనులకు వచ్చే కూలీలకు ఉపాధిహామీ పథకంలో కూలీలు చెల్లించే అవకాశం కల్పిస్తే మాలాంటి వారు కాస్త వ్యవసాయం చేసుకుని బతికేందుకు వీలుంటుంది.

- రాంచంద్రారెడ్డి, రైతు, రాస్నం



- నేడు ప్రపంచ దోమల నివారణ దినం
- రోనాల్డ్ రాస్ మలేరియా వ్యాధికి దోమ కారకమని కనుగొన్న రోజు
- జిల్లాను వణికిస్తున్న మలేరియా, డెంగీ వ్యాధులు
- డెంగీకి అందుబాటులో లేని మందులు
- చికిత్స కన్నా నివారణే ముఖ్యం
- పరిసరాల పరిశుభ్రతే నివారణకు మార్గం



కాటేస్తే.. చేటే

అనేక రకాల ప్రాణాంతకమైన వ్యాధుల వ్యాప్తికి కారకమైన, పరిచయం అవసరం లేని సూక్ష్మజీవి దోమ. తన కాటు ద్వారా మానవుల రక్తాన్ని పీలుస్తూ, తద్వారా వ్యాధులను వ్యాపింపజేసి ఏటా ఎంతోమందిని బలి గొంటోంది ఈ జీవి. ప్రపంచ వ్యాప్తంగా శాస్త్రవేత్తలు ఇప్పటివరకు 3,500 రకాల దోమల జాతులను గుర్తించగా వాటిలో చాలావరకు ప్రమాదకరమైనవేనని పరిశోధనల్లో తేలింది. నేడు ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం...

- వికారాబాద్ (ఫీచర్స్), యాచారం

ఈ రోజునే ఎందుకు జరుపుకుంటారంటే..

ప్రపంచ వ్యాప్తంగా అంతుచిక్కని వ్యాధి భారిన పడి లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయిన సందర్భంలో మన దేశంలో వైద్యుడిగా పని చేస్తున్న ప్రఖ్యాత బ్రిటీష్ శాస్త్రవేత్త రోనాల్డ్ రాస్ 1897, ఆగస్టు 20న నూతన పరిశోధనలకు శ్రీకారం చుట్టాడు. తన పరిశోధనల ద్వారా దోమ కాటు వల్ల సంక్రమిస్తున్న మలేరియా వ్యాధి వల్లే ప్రజలు మృత్యువాత పడుతున్నారని ఆయన నిరూపించారు. అంతేకాకుండా వ్యాధి వ్యాపించే విధానాన్ని ప్రయోగాత్మకంగా నిరూపణ చేసి చూపించారు. అంతే కాకుండా ప్రజల పాలిట మృత్యువుగా పరిణమించిన దోమల నివారణకు చేపట్టాల్సిన చర్యలను ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించేందుకై ఆగస్టు 20వ తేదీని ప్రపంచ దోమల నివారణ దినంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రత్యేక దినాన దోమ కాటు వల్ల కలిగే అనర్థాలు, వ్యాపించే వ్యాధులు, వాటి నివారణా మార్గాలపై ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. అందుకే అప్పటి నుంచి ఏటా ఈ రోజున అంతర్జాతీయ దోమల నివారణ దినంగా నిర్వహిస్తూ పలు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు.

మలేరియా, డెంగీ వ్యాధులు

వైద్య రంగంలో నూతన శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన ప్రస్తుత తరుణంలోనూ దోమ కాటు వల్ల వ్యాపిస్తున్న మలేరియా, డెంగీ వ్యాధులు ప్రజలను వణికిస్తూనే ఉన్నాయి. మలేరియా వ్యాధి కారకమైన ఆడ ఎనాఫిలిస్ దోమ కాటు వల్ల ఏటా ప్రపంచ వ్యాప్తంగా కొన్ని మిలిమన్ల మంది ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. వికారాబాద్ జిల్లాలో ప్రతీ సంవత్సరం సుమారు 2 వేల మంది ఈ వ్యాధితో మరణిస్తున్నారని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వీరిలో చాలా మందికి సరైన అవగాహన లేకపోవడం, సకాలంలో వైద్యం అందని కారణంగానే మరణిస్తున్నారు.

భయభ్రాంతులకు గురి చేస్తున్న డెంగీ...

దోమల వల్ల వ్యాప్తి చెందే వ్యాధుల్లో అత్యంత ప్రమాదకరమైనదిగా డెంగీని చెప్పవచ్చు. ఎడిస్ ఈజిప్టీ అనే దోమ వల్ల ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. మలేరియా వ్యాధి కారకమైన ఆడ ఎనాఫిలిస్ దోమకు, ఎడిస్ ఈజిప్టీ రకం దోమకు చాలా తేడాలున్నాయి. ఆడ ఎనాఫిలిస్ దోమ మురుగు నీటితో పుడుతుంది. అది కేవలం రాత్రి వేళల్లోనే ఎక్కువగా ప్రభావం చూపెడుతుంది. కానీ ఎడిస్ ఈజిప్టీ మాత్రం మంచి నీటిలో పుడుతుంది. రాత్రుల్లోనే కాకుండా పగటిపూట కూడా కాటువేస్తూ అత్యంత వేగంగా డెంగీ వ్యాధిని వ్యాప్తి చెందిస్తుంది. ఈ వ్యాధి భారిన పడి ఇటీవలి కాలంలో వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. వ్యాధి వ్యాపించే విధానం, నివారణా మార్గాలపై సరైన అవగాహన లేకపోవడంతో చాలా మంది విద్యావంతులు కూడా ఈ వ్యాధికి బలవుతుండడం గమనార్హం.

డెంగీకి అందుబాటులో లేని మందులు...

మలేరియా వ్యాధి నివారణకు ప్రస్తుతం పలు రకాల మందులు అందుబాటులో ఉన్నప్పటికీ డెంగీ వ్యాధిని అరికట్టేందుకు మాత్రం ఎలాంటి మందులు ఇప్పటివరకు కనుకొనలేదు. అందువల్ల ఈ వ్యాధిని మలేరియా కన్నా కూడా చాలా ప్రమాదకరమైనదిగా చెప్పవచ్చు. రాత్రి వేళల్లో మాత్రమే సంచరించే మలేరియా వ్యాధి కారక ఆడ ఎనాఫిలిస్ దోమల నుంచి రక్షించుకునేందుకు దోమ తెరల వినియోగం, ఫాగింగ్, దోమల నివారణ మందులను స్ప్రే చేయడం, మస్కిటో కాయిల్స్ వాడడం, రకరకాల ఆయింట్‌మెంట్‌ల వినియోగం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. కానీ డెంగీ వ్యాధి కారకమైన ఎడిస్ ఈజిప్టీ దోమల నివారణకు ఇప్పటిదాకా ఎలాంటి ప్రత్యామ్నాయ మార్గాలు అందుబాటులో లేవు. ముఖ్యంగా వ్యాధి వ్యాపించే విధానంపై మెజార్టీ ప్రజలకు అవగాహన లేకపోవడంతో గత కొన్నేళ్లలో డెంగీ భారిన పడి మృతి చెందుతున్న వారి సంఖ్య జిల్లాలో పెరుగుతూ వస్తోంది. ఏటేటా మృతుల సంఖ్య పెరుగుతున్నా ప్రభుత్వం, అధికారులు వ్యాధి నిర్మూలనకు తగిన చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

డెంగీ లక్షణాలు..

డెంగీ వ్యాధిని మొదట్లోనే గుర్తించడం చాలా కష్టం. జులై నుంచి డిసెంబరు మధ్యలో ఈ వ్యాధి ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుంది. విపరీతమైన జ్వరం, తరచూ జ్వరం వస్తూ, పోతూ ఉండడం, మితిమీరిన నీరసం, ఒళ్లు నొప్పులు, రక్త కణాల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడం వంటివి డెంగీ వ్యాధి లక్షణాలుగా చెప్పవచ్చు. అయితే ప్రత్యేక నిర్ధారిత పరీక్షల ద్వారా మాత్రమే ఈ వ్యాధిని గుర్తించడం వీలవుతుంది.

నివారణే ఉత్తమ మార్గం..

దోమ కాటు వల్ల సంక్రమించే వ్యాధుల నివారణకు పూర్తి స్థాయిలో మందులు కనుగొనడం సాధ్యం కాకపోవడంతో వాటి నివారణే ఉత్తమ మార్గమన్న వాస్తవాన్ని ప్రజలంతా గుర్తించాల్సిన అవసరం ఉంది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల దోమల వ్యాప్తిని చాలా వరకు అరికట్టేవీలుంది. దోమల భారి నుండి కాపాడుకోవడానికి ప్రస్తుతం అనేక మార్గాలు అందుబాటులో ఉన్నాయి. అన్నింటికన్నా ముఖ్యంగా దోమ తెరలను వాడడం అత్యంత శ్రేయస్కరమని శాస్త్రవేత్తలు, వైద్యులు సూచిస్తున్నారు. దోమ తెరలను వాడడం వల్ల ఆఫ్రికా దేశాల్లో మలేరియా మృతులను 50 శాతం వరకు తగ్గించగలిగారు.

తీసుకోవాల్సిన చర్యలు...

కొన్ని ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రమాదకరమైన దోమల వ్యాప్తిని చాలా వరకు అరికట్టవచ్చు. ముఖ్యంగా మురుగు గుంతల్లో నీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం, ఎక్కువ కాలం నీటి నిల్వ లేకుండా చేయడం, పరిసరాల పరిశుభ్రతను పాటించడం, ఆరు బయట మలవిసర్జనకు స్వస్తి పలికి తప్పనిసరిగా మరుగుదొడ్లను వినియోగించడం, టాయిలెట్ల వినియోగంలో పరిశుభ్రతను పాటించడం, దోమలు ఇంట్లోకి రాకుండా తగు చర్యలు తీసుకోవడం, దోమల బ్యాట్‌లను వాడడం వంటి చర్యల ద్వారా వీటి వ్యాప్తిని చాలా వరకు అరికట్టవచ్చు.

నివారణతోనే వ్యాధులు దూరం



దోమలను నివారించుకుంటేనే ఏలాంటి వ్యాధులు ప్రబలవు. పరిసరాలలో మురుగు గుంతలు లేకుండా చూసుకోవాలి. మురుగు గుంతల్లో విధిగా గంబూచియా చేపలు పెంచితే 80శాతం మేర దోమలను నివారించుకోవడం చాలా సులభం. ఇళ్లలో దోమ తెరలు, ఆలౌట్ వాడాలి. కిటికీలకు మెష్‌లు పెట్టుకుంటే చాలా మంచిది.

- డాక్టర్ సంధ్య,యాచారం

ఆదిభట్ల సిగలో మరో ఆణిముత్యం

- న్యుకాన్ ఏరోస్పేస్ ఏర్పాటుతో మరింత ఖ్యాతి ● కేటీఆర్ చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభం
- అంతర్జాతీయ సంస్థల రాకతో ప్రపంచ పటంపై ఆదిభట్లకు చెరగని ముద్ర
- అంతరిక్ష, రక్షణ రంగ విడి భాగాల ఉత్పత్తి కేంద్రానికి ఆదిభట్లలో శ్రీకారం

ఆదిభట్ల: అంతర్జాతీయ సంస్థల రాకతో ప్రపంచ పటంపై చెరగని ముద్ర వేసిన ఆదిభట్ల శిగలో మరో ఆణి ముత్యం మెరిసింది. పలు ఐటీ పరిశ్రమల ఏర్పాటుతో అభివృద్ధి అంతా ఆదిభట్ల పరిసర ప్రాంతాలలోనే కేంద్రీకృతంతో ఇప్పటికే గుర్తింపు పొందిన ఆదిభట్లలో అంతరిక్ష, రక్షణ రంగ విడిభాగాల తయారీలో విశేష అనుభవం కల్గిన న్యుకాన్ ఏరోస్పేస్ అంతార్జాతీయ సంస్థ ఏర్పాటుతో ఆదిభట్ల పేరు అంతర్జాతీయంగా మరోసారి తెరపైకి వచ్చింది. ఆదిభట్లలో అంతర్జాతీయ సంస్థల ఏర్పాటుతో ప్రపంచ చిత్రపటంపై తనదైన ముద్ర వేసిన అందులో టీసీఎస్ సంస్థతో మొదలుకొని టాటా ఏరోస్పేస్, టాటా అడ్వాన్స్ సిస్టం, టాటా లాటిన్ మాటీన్, రక్షణ శాఖకు సంబంధించిన వైమానిక దిగ్గజాలుగా పేర్కొనదగిన బోయింగ్ లాంటి సంస్థలు వేల మంది సిబ్బందితో ఇప్పటికే పనులు ప్రారంభించగా కొన్ని నిర్మాణం దిశలో ఉన్నాయి. ఐటీ పరిశ్రమల ఏర్పాటుతో అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంది.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

న్యుకాన్ ఏరోస్పేస్‌తో మరింత గుర్తింపు

హైదరాబాద్ కేంద్రంగా న్యుకాన్ ఏరోస్పేస్ విమానయాన, రక్షణ రంగ ఉత్పత్తులకు సంబంధించి అత్యాధునిక యంత్ర సామగ్రి కల్గి ఉన్న సంస్థ న్యుకాన్ ఏరోస్పేస్ సంస్థను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, హోంశాఖ మంత్రి నాయిని నర్సింహరెడ్డిల చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభించడంతో ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న ఆదిభట్ల పేరు మరో సారి తెరపైకి వచ్చింది. సముద్రం, భూమి మరియు అంతరిక్ష, రక్షణ రంగ సంస్థల కోసం అత్యంత ఖచ్చితత్వం కల్గిన నియంత్రణ వ్యవస్థలను తయారు చేయడంలో అగ్రగామి సంస్థగా గుర్తించబడిన సంస్థ న్యుకాన్ ఏరోస్పేస్ సంస్థ తమ అతి పెద్ద ఉత్పత్తి మరియు అసెంబ్లీ ఏవియేషన్ స్పేస్, రక్షణ రంగ ఉత్పత్తుల టెస్టింగ్ సదుపాయాన్ని ఆదిభట్ల వద్ద ఏర్పాటు చేయడంతో రానున్న రోజుల్లో ఆదిభట్ల ఎంతో అభివృద్ధి పదంలోకి రానున్నట్లు ఇక్కడి ప్రజలు భావిస్తున్నారు.

అంబరాన్నంటిన తీజ్ పండగ


మురళీనగర్‌లో తీజ్‌పండగలో పాల్గొన్న ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

కందుకూరు: తెలంగాణ సంస్కృతి గిరిజనుల సంప్రదాయాలను ప్రతిభింబించే తీజ్ పండగను మురళీనగర్ గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. మూడు రోజుల పాటు గ్రామంలో బొడ్రాయి(నాబీశిల) పండగను జరుపుకున్న గిరిజన ప్రజలు శనివారం తీజ్ పండగను జరుపుకున్నారు.ఈ ఉత్సవాలకు మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, ముఖ్యఅతిథులుగా హాజరైయ్యారు. ఆయన గ్రామస్థులు సమిష్టిగా కలిసి తీజ్ పండగను జరుపుకోవడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. రాబోయే రెండు సంవత్సరాల్లో ప్రతి గ్రామంలో ఇంటింటికి నల్లా ద్వార మంచినీరు అందించనున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉచిన విద్యుత్‌ను సరఫరాచేస్తున్నట్లు తెలిపారు. మురళీనగర్ నుంచి నేదునూరు వరకు ఉన్న నాలుగు కిలోమీటర్ల మెటల్ రోడ్డును బీటీ రోడ్డుగా ఏర్పాటు చేయడానికి నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. గ్రామంలో మౌలికవసతుల కల్పనకు 10లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో జరుపుకునె తీజ్ పండగ మన సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా ఉంటుందన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అమృత, ఎంపీటీసీ సభ్యురాలు జయ్యమ్మ, మండల సహకార సంఘం చైర్మన్ ఎస్ మల్లేష్, ఎంపీటీసీ సభ్యులు సరికొండ పాండు, సర్పంచ్‌లు యాదయ్య, అంజయ్య, నాయకులు ఎజి అంజయ్య, లక్ష్మినర్సింహ్మారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పాండురంగారెడ్డి, కాకి ధశరథ, నాయకులు జవహర్‌నాయక్, రాంచందర్, రాంసింగ్, శంకర్ పాల్గొన్నారు.

డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

అంతర్జాతీయం

పోలియో రహిత దేశంగా సోమాలియా

ప్రపంచ ఆరోగ్య సంస్థ సోమాలియాను పోలియో రహిత దేశంగా ఆగస్టు 13న ప్రకటించింది. మూడేళ్లగా సోమాలియాలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆఫ్ఘనిస్థాన్, నైజీరియా, పాకిస్థాన్ లలో మాత్రమే పోలియో కేసులు నమోదవుతున్నాయి. సోమాలియాలో చివరిగా 2014లో పోలియో కేసు నమోదైంది. సోమాలియాను పోలియో రహిత దేశంగా ప్రకటించినా వ్యాధికి గురయ్యే అవకాశాలు ఉన్నందువల్ల టీకాలను నిరంతరం అందించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది.

బార్సిలోనాలో ఉగ్రదాడి



స్పెయిన్‌లోని బార్సిలోనాలో ఆగస్టు 17న ఉగ్రవాదులు జరిపిన దాడిలో 13 మంది మరణించారు. బార్సిలోనాలోని లస్ రంబ్లస్ రహదారిలో ఉగ్రవాదులు వ్యానుతో పాదచారుల పైకి దూసుకెళ్లడంతో పలువురు గాయపడ్డారు. దాడి తమ పనేనని ఐసిస్ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. పోలీసులు ఐదుగురు ఉగ్రవాదులను కాల్చి చంపారు. పర్యాటకులు, జనసంచారంతో ఉండే ఈ దారిని దాడికి ఉగ్రవాదులు ఎన్నుకొన్నారు. 2004లో స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో అల్‌ఖైదా ప్రేరేపిత ఉగ్రవాదులు రైళ్లలో పేలుళ్లకు పాల్పడటంతో 191 మంది మరణించారు.

అమెరికా ఉగ్ర జాబితాలో 'హిజ్బుల్ ముజాహిదీన్'

కశ్మీర్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హిజ్బుల్ ముజాహిదీన్‌ను విదేశీ ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది. హిజ్బుల్ అధిపతి సయ్యద్ సలావుద్దీన్‌ను రెండు నెలల క్రితం అంతర్జాతీయ ఉగ్రవాదిగా అమెరికా ప్రకటించింది. 1989లో ఏర్పాటైన హిజ్బుల్ కశ్మీర్‌లో పెద్ద ఉగ్రవాద సంస్థల్లో ఒకటి. తాజా ప్రకటనతో ఆ సంస్థకు నిధుల సమీకరణ కష్టతరం కానుంది. ఆంక్షల కారణంగా హిజ్బుల్‌పై చట్టపరమైన సంస్థలు చర్యలు చేపట్టడానికి వీలుంటుంది.

పురస్కారం

శంకర్‌రావుకు రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకం

ఛత్తీస్‌గఢ్ పోలీస్ జవానుకు ఈ ఏడాది అత్యున్నత పోలీస్ పురస్కారం లభించింది. కమాండర్ శంకర్‌రావుకు మరణానంతరం 'రాష్ట్రపతి పోలీస్ శౌర్య' పతకాన్ని ప్రకటించారు. 2015లో నక్సల్స్‌తో జరిగిన పోరులో ఛత్తీస్‌గఢ్ పోలీస్ ప్లటూన్ కమాండర్ శంకర్‌రావు ప్రాణాలు కోల్పోయారు. పోలీస్ విభాగంలో అత్యున్నత పురస్కారంగా భావించే రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకాన్ని పొందారు.

ఐదుగురికి 'కీర్తిచక్ర'

శాంతి సమయంలో సైనికులకు ఇచ్చే రెండో అత్యున్నత పురస్కారం 'కీర్తిచక్ర'కి ఈ సారి ఐదుగురిని ఎంపిక చేశారు. వీరిలో ముగ్గురికి మరణానంతరం ప్రకటించారు. వారిలో గూర్ఖా రైఫిల్స్‌కి చెందిన హవాల్దార్ గిరిస్ గురుంగ్, నాగా రెజిమెంట్‌కు చెందిన మేజర్ డేవిడ్ మన్లుం, సీఆర్పీఎఫ్ 49వ బెటాలియన్ కమాండెంట్ ప్రమోద్ కుమార్ ఉన్నారు. గార్వారా రైఫిల్స్‌కు చెందిన మేజర్ ప్రీతం సింగ్, సీఆర్పీఎఫ్ సీనియర్ అధికారి చేతన్‌కుమార్ చీతా కీర్తిచక్ర పొందిన మిగిలిన ఇద్దరు.

జాతీయం

రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల దిగుబడి

దేశంలో ఆహార ధాన్యాల దిగుబడి 2016-17 సంవత్సరంలో రికార్డు స్థాయిలో నమోదైంది. 2016-17 మొత్తం 27.56 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయినట్లు కేంద్రం ఆగస్టు 16న ప్రకటించింది. 2015-16లో 25.17 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల దిగుబడి వచ్చింది. వరి దిగుబడి 10.41 కోట్ల టన్నుల నుంచి 11.01 కోట్ల టన్నులకు పెరిగింది. గోధుమలు 9.29 కోట్ల టన్నుల నుంచి 9.83 కోట్ల టన్నులకు, పప్పు ధాన్యాలు 1.63 కోట్ల టన్నుల నుంచి 2.29 కోట్ల టన్నులకు పెరిగింది. చెరకు ఉత్పత్తి 11.98 శాతం మేర పడిపోయింది. పత్తి ఉత్పత్తి 3.01 కోట్ల బేళ్ల నుంచి 3.30 కోట్ల బేళ్లకు పెరిగింది.

ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా రాజీనామా



ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా తన పదవికి ఆగస్టు 18న రాజీనామా చేశారు. సీఈవోగా తప్పుకొన్న సిక్కాను కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్‌గా నియమించారు. తాత్కాలిక సీఈవో & ఎండీగా యూబీ ప్రవీణ్ రావును నియమించారు. 2014 జూన్ 12న సిక్కా ఇన్ఫోసిస్ సీఈవో & ఎండీగా బాధ్యతలు చేపట్టారు. 1986లో ఇన్ఫోసిస్‌లో చేరిన ఆయన ప్రస్తుతం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సీఐఐ నేషనల్ కౌన్సిల్, నాస్కామ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ప్రవీణ్ సభ్యుడిగా ఉన్నారు. ఇన్ఫోసిస్ బీపీవోకు కూడా ప్రవీణ్ ఛైర్మన్.

డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

పరుగుల వీరుడు మిల్కాసింగ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ సౌహార్ద రాయబారిగా నియమితులయ్యారు. దక్షిణాసియా ప్రాంతంలో శారీరక శ్రమ పెంపుదల ఆవశ్యకతపై ప్రచారం చేయడానికి మిల్కాను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపిక చేసింది. ఈ ప్రాంతంలో 2025 నాటికి శారీరక శ్రమ 90 శాతం ఉండేలా, అంటువ్యాధులు కాని రోగాల విస్తృతిని 25 శాతానికి పరిమితం చేసేలా డబ్ల్యూహెచ్ఓ కార్యాచరణ రూపొందించింది. దీనికి ప్రచార కర్తగా మిల్కాను నియమించింది.

క్రీడలు

బల్గేరియా ఓపెన్ విజేత లక్ష్యసేన్



బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత యువ క్రీడాకారుడు లక్ష్యసేన్ నిలిచాడు. బల్గేరియా రాజధాని సోఫియాలో జరిగిన టోర్నీ పురుషుల సింగిల్స్ ఫైనల్లో లక్ష్యసేన్ 18-21, 21-12, 21-17తో క్రోయేషియాకు చెందిన రెండో సీడ్ డురెకిన్ జాక్‌పై గెలిచి టైటిల్ సొంతం చేసుకొన్నాడు. లక్ష్యకు ఇది రెండో అంతర్జాతీయ టైటిల్. గతేడాది ఇండియా ఇంటర్నేషనల్ సిరీస్ టైటిల్‌ను గెలుచుకొన్నాడు. ప్రస్తుతం జూనియర్ ప్రపంచ నెంబర్ వన్‌గా ఉన్న లక్ష్యసేన్‌కు సీనియర్ విభాగంలో ఇది రెండో అంతర్జాతీయ టైటిల్.

శ్రీలంకతో టెస్ట్ సిరీస్ క్లీన్‌స్వీప్

శ్రీలంకతో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. విదేశీ గడ్డపై మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన తొలి భారత జట్టుగా కోహ్లీ సేన ఘనత సాధించింది.



'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' శిఖర్ ధావన్‌కు, 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు హర్దిక్ పాండ్యకు లభించింది. చివరి టెస్టులో భారత ఇన్నింగ్స్ 171 పరుగులతో విజయం సాధించింది. తాజా విజయంతో టెస్టు ర్యాంకింగ్‌లో భారత్ 125 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

రోజర్స్ కప్ విజేత అలెగ్జాండర్

వింబుల్డన్ గెలిచి మంచి ఫామ్‌లో ఉన్న రోజర్ ఫెదరర్‌ను రోజర్స్ కప్ ఫైనల్లో జర్మనీ యువ ఆటగాడు అలెగ్జాండర్ జ్వెరెవ్ ఓడించాడు. మాంట్రియాల్‌లో జరిగిన ఫైనల్లో జ్వెరెన్ 6-3, 6-4 తేడాతో ఫెదరర్‌ను ఓడించి కప్ గెలుచుకొన్నాడు. ఈ విజయంతో అలెగ్జాండర్ ప్రపంచ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో ఏడో స్థానానికి చేరుకొన్నాడు.


స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్

కారప్పూస, బూందీ, మురుకులు, మిక్చర్ వంటి సంప్రదాయ చిరు ఆహార పదార్థాలు; ఆలు చిప్స్, ఫ్రెంచి ఫ్రైస్, కుర్‌కురే, ఫ్రెయామ్స్ వంటి ఆధునిక టైంపాస్ స్నాక్స్ గురించి మనందరికీ తెలుసు. వీటిలో కొన్ని వంటనూనెలో ఫ్రై చేసినవి కాగా మరికొన్ని ఎక్స్‌ట్రూడెడ్ ఆహార పదార్థాలు. మధ్యాహ్న సమయంలో టీ తోపాటు స్నాక్స్‌గా/ టైంపాస్ స్నాక్స్‌గా వీటిని ఎక్కువగా తింటుంటారు. ఈ ఆహార పదార్థాలు రుచిగా ఉన్నప్పటికీ కొన్ని రకాల అనారోగ్యాలకు కారణమౌతున్నాయి. అందుకే వీటికి ప్రత్యామ్నాయంగా సహజమైన గింజలను లేదా నట్స్‌ను తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. జీడిపప్పు, వేరుశనగ గింజలు, బఠాణీలు వంటివి మంచి బలవర్ధకమైన



పోషకవిలువలు ఉన్న నట్స్/ గింజలుగా పరిగణించవచ్చు. వీటిలో తక్కువ కార్బొహైడ్రేట్స్, అధిక పీచు పదార్థం, అధిక కేలరీల శక్తితోపాటు అధికంగా అన్‌శాచురేటెడ్ కొవ్వు ఉంటాయి. అందుకే ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా పుష్టిగా ఉంచేందుకు తోడ్పడతాయి. వేరు శనగ గింజల్లో ఉండే మోనోశాచురేటెడ్ ఫాటీ యాసిడ్స్, రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి తోడ్పడుతున్నట్లు పరిశోధనల్లో వెల్లడయింది. అంతేకాకుండా వీటిలో పుష్కలంగా ఖనిజాలు, విటమిన్లు ఉండటం వల్ల ప్రతిరోజూ పిడికెడు వేరుశనగ గింజలను తినడం ఆరోగ్యానికి మంచిదని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. జీడిపప్పులో అధిక అన్‌శాచురేటెడ్ కొవ్వు, విటమిన్ ఇ, మెగ్నీషియం, జింక్ ఖనిజాలు అధికంగా ఉంటాయి. జీడిపప్పును తినడం వల్ల గుండె సంబంధ వ్యాధులు రాకుండా నివారించవచ్చని, మధుమేహాన్ని కూడా రానివ్వదని పరిశోధకులు తెలియజేస్తున్నారు. బఠానీల్లో ఎముకల వృద్ధికి తోడ్పడే విటమిన్ కె, మాంగనీస్ ఖనిజాలు అధికంగా ఉంటాయి.

రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్: ఇటీవల మనదేశంలో ప్యాక్‌డ్ ఫుడ్ వినియోగం గణనీయంగా పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం రెడీ - టు - ఈట్ స్నాక్స్, నమ్‌కిన్స్ మార్కెట్ రూ.50,000 కోట్లకు పైగా ఉంది. 2014 - 19 కాలంలో సగటున ఏడాదికి 22 శాతం వృద్ధి ఉండవచ్చని పరిశ్రమ వర్గాల అంచనా. పల్లెలు, పట్టణాలు, నగరాల్లో మారుతున్న జీవన సరళి; నూతన ఉత్పత్తుల ఆవిష్కరణపై పెరుగుతున్న ఆసక్తి; పెరుగుతున్న రిటైలింగ్ ; ప్రభుత్వ ప్రోత్సాహకాల కల్పన వంటి కారణాల వల్ల రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్ రోజురోజుకీ వృద్ధి చెందుతోంది.

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్: పలు ఆరోగ్య అనుకూల లక్షణాలు ఉన్న అన్ని రకాల గింజలను కలిపి తినడం ద్వారా శరీరానికి మెరుగైన పలు పోషకాలు లభించడానికి అవకాశం ఉంటుంది. బఠాణీలు, జీడిపప్పు, వేరుశనగ వంటివాటిని నేరుగా తినడానికి వీలుగా ఉండేలా తయారుజేసి నిర్ణీత నిష్పత్తిలో వాటిని కలిపి ప్రత్యేకమైన ఒక ప్యాకెట్ ద్వారా అందివ్వడమే మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్ యూనిట్ పని.

అవసరమైన యంత్ర పరికరాలు: • ట్రే డ్రయ్యర్ • రోస్టర్ • ఫ్రయ్యింగ్ పాన్ • కోటింగ్ పాన్ • ప్యాకింగ్ మిషన్ • తూనిక యంత్రాలు తదితరాలు

ముడి పదార్థాలు: • జీడిపప్పు • వేరుశనగ గింజలు • డ్రై బఠాణీలు • వంట నూనె • ఉప్పు • మసాలా దినుసులు • ప్లాస్టిక్ ప్యాకింగ్ ఫిల్మ్ • అట్టపెట్టెలు

తయారీ విధానం: బఠాణీలను ముందుగా 8 గంటలపాటు నీటిలో నానబెట్టి తరవాత నీరు తీసివేసి రోస్టింగ్ చేయాలి. బఠాణీల పై పొర తీసివేయాలి. వేరు శనగ గింజలను కూడా రోస్టింగ్ చేసి పైపొట్టు తీసివేయాలి. నాణ్యమైన జీడిపప్పును కూడా రోస్టింగ్ చేయాలి. ఈ మూడింటిని నిర్ణీత నిష్పత్తిలో కలిపి ఉప్పు చేర్చి రెడీ టు ఈట్ స్నాక్స్‌గా ప్యాక్ చేయాలి. వీటికి కొంత పరిమాణంలో మసాలా దినుసుల పొడి కలిపి మసాలా నట్స్‌గా కూడా తయారుచేయవచ్చు. మార్కెటింగ్ అవసరాల మేరకు 35గ్రా, 100గ్రా, 250గ్రా, 500గ్రా, 1 కిలో పరిమాణాల్లో ప్యాకెట్లను రూపొందించుకోవచ్చు. ఎక్కువగా 35గ్రా, 50గ్రా ప్యాకెట్స్ వినియోగదారులకు అనుకూలంగా ఉంటాయి.

మార్కెటింగ్: వినియోగదారుల సౌలభ్యం మేరకు అన్ని రకాల రిటైల్ దుకాణాల్లో, సూపర్ మార్కెట్లలో రెడి టు ఈట్ స్నాక్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలి. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లలో, బార్ & రెస్టారెంట్లలో వీటికి డిమాండ్ అధికంగా ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: 250 కేజీలు(ఒక రోజు - ఒక షిఫ్టుకు)

పరిశ్రమ వ్యయం: రూ.25 లక్షలు

What are the total marks scored...

QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What value should come in place of the question mark (?) in the following questions?

1. $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
(1) 196 (2) 125 (3) 169 (4) 225 (5) 81

2. $4\frac{1}{2}+\left(1\div2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
(1) $\frac{23}{13}$ (2) $\frac{13}{23}$ (3) $\frac{25}{13}$ (4) $\frac{25}{26}$
(5) None of these

3. $\left\{(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right\}\div\left\{(14)^2\times(529)^{\frac{1}{2}}\right\}=?$
(1) 5.75 (2) 6.75 (3) 7.75 (4) 6.25 (5) 6.50

4. $-676.76+1237+897.34-?=1294.25$
(1) 168.2 (2) 164.2 (3) 154.2 (4) 164.8
(5) None of these

5. $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6\div36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}=?$
(1) 1360 (2) 1177 (3) 1470 (4) 1280 (5) 1170

Direction (6-10): Study the following table carefully and answer the given questions. Table shows the percentage of marks scored by five different students in six different subjects.

Student→ Marks ↓	Math (150)	English (120)	Reasoning (50)	Computer (50)	Marketing (100)	GS (200)
Lucky	64%	65%	52%	60%	77%	49.5%
Priti	70%	50%	56%	58%	57%	54.5%
Kumkum	65%	75%	70%	54%	63%	57%
Alka	48%	55%	64%	56%	71%	61%
Poonam	56%	40%	48%	46%	53%	52.5%

6. What are the total marks scored by Priti in all the six subjects together?
(1) 378 (2) 386 (3) 388 (4) 398 (5) None of these

7. What is the average marks scored in Reasoning by all the students?
(1) 26 (2) 27 (3) 28 (4) 29 (5) None of these

8. Marks scored by Kumkum in Computer is **approximately** what percentage of marks scored by Alka in English?
(1) 42% (2) 41% (3) 40% (4) 39%
(5) None of these

9. What is the difference between the total marks scored by Lucky in Reasoning and Kumkum in GS and total marks scored by Priti in Reasoning and Alka in Math?
(1) 80 (2) 100 (3) 90 (4) 120 (5) None of these

10. What is the aggregate **approx** percentage of Poonam considering all the six subjects?
(1) 47% (2) 54% (3) 57% (4) 50%
(5) None of these

Direction (11-15) : What will come in place of question mark (?) in the following number series.

11. 3 11 ? 115 567 3411
(1) 25 (2) 27 (3) 42 (4) 37 (5) 33

12. 326.34375 219.0625 90.125 29.25 11 ?
(1) 9 (2) 8 (3) 5.5 (4) 7.5 (5) 6.5

13. 5 4 23 7 3 24 9 2 ? 11 1 14
(1) 29 (2) 31 (3) 20 (4) 21 (5) 25

14. 19 35 89 217 ? 899
(1) 429 (2) 431 (3) 420 (4) 421 (5) 467

15. 19 29 47 77 125 ?
(1) 235 (2) 283 (3) 200 (4) 220 (5) 225

16. A tank is fitted with 8 pipes, some of them that fill the tank and other pipes are meant to empty the tank. Each pipe that fills the tank can fill it in 8 hours, while each of those that empty the tank can empty it in 6 hours. All the pipes are kept open. When the tank is full, it will take exactly 6 hours for the tank to empty. How many pipes are filling the tank?
(1) 4 (2) 3 (3) 6 (4) 2 (5) None of these

17. Wheels of diameters 7 cm and 14 cm start rolling simultaneously form X and Y, 1980 cm apart, towards each other in opposite directions. Both of them make same number of revolutions per second. If both of them meet after 10 second, then find the speed of the smaller wheel.
(1) 32 cm/s (2) 42 cm/s (3) 56 cm/s
(4) 66 cm/s (5) 44 cm/s

18. There is a ring road connecting points P, Q, R and S. The road is in a complete circular form but having several approach roads leading to the centre. Exactly in the centre of the ring road there is a tree which is 20 Km from Point P on the circular road. You have taken a round of circular road starting from point P and finish at the point after touching points Q, R and S. You then drive 20 km interior towards the tree from point P and from there, reach somewhere in between Q and R on the ring road. How much distance do you have to travel from the tree to reach the point between Q and R on the ring road?
(1) 35 km (2) 42 km (3) 20 km (4) 25 km
(5) None of these



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

(1-5) :

1. (3) $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
$\Rightarrow \frac{66\times\sqrt{?}}{78}=11$
$\Rightarrow \sqrt{?}=\frac{78\times11}{66}=13$
$\therefore\ ?=169$

2. (1) $4\frac{1}{2}+\left(1\div2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
$=\frac{9}{2}+\left(1\times\frac{9}{26}\right)-\frac{40}{13}$
$=\frac{9}{2}+\frac{9}{26}-\frac{40}{13}$
$=\frac{117+9-80}{26}$
$=\frac{46}{26}=\frac{23}{13}$

3. (2) $\left[(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right]\div\left[(14)^2\times(529)^{\frac{1}{2}}\right]$
$=(21\times207\times7)\div(196\times23)$
$=\frac{21\times207\times7}{196\times23}=6.75$

4. (5) $-676.76+1237+897.34-?=1294.25$
$\Rightarrow 1457.58-?=1294.25$
$\Rightarrow ?=1457.58-1294.25$
$=163.33$

5. (4) $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6\div36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}$
$=\frac{(110+64+16)^2}{100}+375+544$
$=\frac{36100}{100}+919$
$=919+361=1280$

(6-10) :

6. (3) Required total
$=150\times\frac{70}{100}+120\times\frac{50}{100}+50\times\frac{56}{100}+50\times\frac{58}{100}+100\times\frac{57}{100}+200\times\frac{54.5}{100}$
$=105+60+28+29+57+109$
$=388$

7. (4) Required average
$=\frac{50}{5\times100}\times(52+56+70+64+48)$
$=\frac{1}{10}\times290$
$=29$

8. (2) Required percentage (%)
$=\left[\frac{50\times\frac{54}{100}}{120\times\frac{55}{100}}\times100\right]\%$
$=\left(\frac{27}{66}\times100\right)\%$
$=40.90\%\approx41\%$

9. (5) Required difference
$=\left(50\times\frac{52}{100}+200\times\frac{57}{100}\right)-\left(50\times\frac{56}{100}+150\times\frac{48}{100}\right)$
$=(26+114)-(28+72)$
$=140-100=40$

10. (4) Total marks obtained by Poonam
$=150\times\frac{56}{100}+120\times\frac{40}{100}+50\times\frac{48}{100}+50\times\frac{46}{100}+100\times\frac{53}{100}+200\times\frac{52.5}{100}$
$=84+48+24+23+53+105$
$=337$
$\therefore$ Required % $=\left(\frac{337}{670}\times100\right)\%$
$=50.29\%$
$\approx 50\%$

(11-15) :

11. (2) The number series is as follows:
$3\times2+5=11$
$11\times3-6=\mathbf{27}$
$27\times4+7=115$
$115\times5-8=567$
$567\times6+9=3411$

12. (4) The number series is as follows:
$326.34375\div1.5+1.5=219.0625$
$219.0625\div2.5+2.5=90.125$
$90.125\div3.5+3.5=29.25$
$29.25\div4.5+4.5=11$
$11\div5.5+5.5=\mathbf{7.5}$

13. (4) The number series is as follows:
$5\times4+3=23$
$7\times3+3=24$
$9\times2+3=\mathbf{21}$
$11\times1+3=14$


14. (5) The number series is as follows :
$19+2\times2^3=35$
$35+2\times3^3=89$
$89+2\times4^3=217$
$217+2\times5^3=\mathbf{467}$
$467+2\times6^3=899$

15. (3) The number series is as follows:
19 29 47 77 125 **200**
+10 +18 +30 +48 +75
+8 +12 +18 +27
×1.5 ×1.5 ×1.5

16. (1) Let the no. of filler pipe $=x$
$\therefore$ No. of empty pipe $=8-x$
ATQ, $\frac{8-x}{6}-\frac{x}{8}=\frac{1}{6}$
$\Rightarrow \frac{4(8-x)-3x}{24}=\frac{1}{6}$
$\Rightarrow 32-4x-3x=4$
$\Rightarrow 7x=28$
$\Rightarrow x=4$

17. (4) Let the speed of smaller wheel $=x$ c.m/s
In 10 sec, it will cover $10x$ cm.
$\therefore$ Distance covered by the smaller wheel in one revolution
$=2\times\frac{22}{7}\times3.5=22$ cm
$\therefore$ No. of revolutions made by smaller wheel in 10 sec
$=\frac{10x}{22}=\frac{5x}{11}$ .... (i)
Distance covered by bigger wheel in 10 sec $=(1980-10x)$ cm
$\therefore$ No. of revolutions made by bigger wheel in 10 sec $=\frac{1980-10x}{44}$ ....(ii)
ATQ,
$\frac{5x}{11}=\frac{1980-10x}{44}$
$\Rightarrow 20x+10x=1980$
$\Rightarrow 30x=1980$
$\Rightarrow x=\frac{1980}{30}=66$ cm/sec.

18. (3)



Clearly, radius of the circle is 20 km.
Hence, One has to cover a distance of 20 km to reach a point between Q and R.

ఉద్యోగాలు

ఒఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఒఎన్‌జిసి) - నెట్ 2017 ద్వారా **ఇ 1 లెవెల్ ఎగ్జిక్యూటివ్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 27

హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ **ఖాళీలు:** 20

అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(పర్సనల్ మేనేజ్‌మెంట్/ హెచ్‌ఆర్‌డి/ హెచ్‌ఆర్‌ఎం)/ పీజీ (పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్)/ రెండేళ్ల పీజీ డిప్లొమా(పిఎం/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు

యుజిసి నెట్ సబ్జెక్ట్: లేబర్ వెల్ఫేర్/ పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ లేబర్ అండ్ సోషల్ వెల్ఫేర్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (సబ్జెక్ట్ కోడ్ 55)/ మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)

ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ **ఖాళీలు:** 5

అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(ఫైనాన్స్) పూర్తిచేసి ఉండాలి

వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు

యుజిసి నెట్ సబ్జెక్ట్: మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)

అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ **ఖాళీలు:** 2

అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(హిందీ) పూర్తి చేసి ఉండాలి. డిగ్రీలో ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. ట్రాన్స్‌లేషన్ వర్క్‌లో అనుభవం ఉండాలి.

వయసు: జనవరి 1 నాటికి 40 ఏళ్లు మించరాదు

యుజిసి నెట్ సబ్జెక్ట్: హిందీ(సబ్జెక్ట్ కోడ్ 20)

ఎంపిక: యుజిసి నెట్(నవంబర్ 2017) స్కోరు, అకడమిక్ మెరిట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా

అభ్యర్థులు ముందుగా యుజిసి నెట్ 2017కు దరఖాస్తు చేసుకొని రిజిస్ట్రేషన్/ రోల్ నెం వచ్చిన తరవాతనే ఒఎన్‌జిసికి అప్లయ్ చేసుకోవాలి

యుజిసి నెట్ 2017 ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11

యుజిసి నెట్ 2017 : నవంబరు 5

యుజిసి నెట్ వెబ్‌సైట్ : http://cbsenet.nic.in

ఒఎన్‌జిసి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 21 నుంచి

ఒఎన్‌జిసి ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19

ఒఎన్‌జిసి ఇంటర్వ్యూలు: 2018 జనవరిలో

వెబ్‌సైట్: www.ongcindia.com

ఎన్‌ఎఫ్‌ఎల్

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్(ఎన్‌ఎఫ్‌ఎల్)- **మేనేజ్‌మెంట్ ట్రైనీస్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 36

విభాగాలవారీ ఖాళీలు: హెచ్‌ఆర్ 12, మార్కెటింగ్ 24

వయసు: ఆగస్టు 31 నాటికి 29 ఏళ్లు మించరాదు

అర్హత: 60 శాతం మార్కులతో (ఎంబిఏ/ పీజీ డిగ్రీ/ డిప్లొమా) (పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ ఆర్)/ ఎమ్మెస్సీ(అగ్రికల్చర్)/ (ఎంబిఏ/ పీజీడిబిఎం) (మార్కెటింగ్/ అగ్రి బిజినెస్ మార్కెటింగ్ / ఇంటర్నేషనల్ మార్కెటింగ్ / రూరల్ మేనేజ్‌మెంట్) ఉత్తీర్ణులై ఉండాలి.

ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా

ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23న

పరీక్ష కేంద్రం: హైదరాబాద్ తదితర ప్రధాన నగరాలు

దరఖాస్తు ఫీజు: రూ.735(ఎస్సీ/ ఎస్టీ/ ఎక్స్ సర్వీస్‌మెన్/ దివ్యాంగులు/ డిపార్టుమెంటల్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంది)

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 6

వెబ్‌సైట్: www.nationalfertilizers.com

అడ్మిషన్స్

ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు

నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు)- కింది **డిస్టెన్స్ ఎడ్యుకేషన్** కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

కోర్సులు: రెండేళ్ల మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్) ప్రోగ్రామ్, ఏడాది పీజీ డిప్లొమా (హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంట లెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ ఛైల్డ్ రైట్స్ లా/ కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా& సైబర్ ఫోరెన్సిక్)

అర్హత: డిగ్రీ పూర్తిచేసి ఉండాలి

దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: http://ded.nls.ac.in

సూక్తి

మనిషి
ఔన్నత్యానికి
కొలబద్ద మేధస్సు
కాదు హృదయం
- మదర్ థెరిసా

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంన ▸ ....
2. రకొత ▸ ....
3. రంశిబి ▸ ....
4. కివాలి ▸ ....

టంగ్ ట్విస్టర్స్



1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Two tiny tigers take two taxis to town.

ఔనా!

ఆస్ట్రేలియాలో 10 వేల బీచ్‌లు ఉన్నాయి. రోజుకో బీచ్‌ను సందర్శించినా 27 ఏళ్ల పడుతుంది.





ఎవరైనా పిల్లలు బాగా హుషారుగా ఉంటే అబ్బో ఈ అబ్బాయికి తెలివి అంతా ఇంతా కాదు అని అంటుంటారు. మరి నిజంగా తెలివిని పరీక్షించాలంటే? ఓ వ్యక్తిని మేధావిగా గుర్తించాలంటే? అవి తెలుసుకోవడానికే ఓ పరీక్ష ఉంది.. అదే - 'ఐక్యూ(Intelligence Quotient) టెస్ట్. మహామహులే ఆ పరీక్షలో నెగ్గాలంటే తలలు పట్టుకుంటారు. అలాంటిది తెలివితేటల్లో ప్రఖ్యాత శాస్త్రవేత్తలు అల్బర్ట్ ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌ల స్థాయిని దాటేశాడు ఓ తెలుగు కుర్రాడు. అతడే బండి యశ్వంత్.

ఐక్యూ 162.. భాషలు 5

తెలివితేటలకు తూకం వేయాలంటే.. 'ఐక్యూ'(ఇంటెలిజెన్స్ కోషంట్) పరీక్షలో సత్తా చాటాల్సిందే. అందులో నెగ్గితే.. ప్రపంచ మేధావుల జాబితాలో ఒకరిగా పేరు పొందొచ్చు. బ్రిటన్‌లో ఈమధ్యే జరిగిన ఐక్యూ టెస్ట్‌లో మన తెలుగు అబ్బాయి మెరిశాడు. పన్నెండేళ్ల 'బండి యశ్వంత్' 162 మార్కులు గానూ, 162 సాధించి(ఐక్యూ పరీక్షలో అత్యధిక మార్కులు) ఔరా అనిపించాడు. వృత్తిరీత్యా యశ్వంత్ కుటుంబం లండన్‌లోని 'రీడింగ్'లో నివాసముంటుంది. యశ్వంత్ తండ్రి కృష్ణమోహన్, తల్లి మాధవి లత సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా చేస్తున్నారు. కృష్ణమోహన్ స్వస్థలం తెనాలి(గుంటూర్)లోని కొలకలూరు కావడం విశేషం.



బ్రిటన్‌లో ఉన్న 'మెన్సా' క్లబ్ ఐక్యూను పరీక్షించడంలో ఎంతో ప్రఖ్యాతి చెందింది. ప్రపంచంలోనే అతి పురాతనమైన ఐక్యూ క్లబ్ ఇదే కావడం విశేషం. 1964లో రోలాండ్ బెరిల్, డాక్టర్ లాన్స్‌వేర్ కలిసి దీన్ని ప్రారంభించారు.

Mensa
The High IQ Society

'నేను ఈ విజయాన్ని నమ్మలేకపోతున్నాను. ఎంతో ఆనందంగా ఉంది. నాకు పజిళ్లు పూర్తి చేయడమంటే భలే సరదా. రూబిక్ క్యూబ్ సాల్వ్ చేసేదాకా పట్టు వదలను. త్వరలోనే ముంబైలో జరిగే 'ప్రపంచ రూబిక్ క్యూబ్ టోర్నమెంట్'లో పాల్గొనబోతున్నాను. నాకు ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులంటే చాలా ఇష్టం. భవిష్యత్తులో మంచి వ్యాపారవేత్తను కావాలని అనుకుంటున్నాను. కాల్పనిక కథలు చదువుతుంటాను. కొత్త టెక్నాలజీ గురించి ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుంటాను. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించాను. క్రికెట్ నా ఫేవరేట్ గేమ్. జర్మనీ, ఫ్రెంచి, స్పానిష్ భాషల్లో కూడా మాట్లాడగలను. ప్రస్తుతం లాటిన్, రష్యన్ భాషలను నేర్చుకుంటున్నాను. 'ఆస్ట్రానమీ క్లబ్'లో నేను ఓ మెంబర్‌ని కూడా. నాకు ఇష్టమైన పనిని, మనసు పెట్టి చేస్తాను'.

- యశ్వంత్

ఐక్యూ టెస్ట్ పరీక్ష ఎలా ఉంటుందంటే..

- ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. ఒకటి 'కెటెల్ 3బీ పేపర్'. రెండోది 'కల్చర్ ఫెయిర్ స్కేల్'. ఈ రెండూ కలిపి రెండున్నర గంటల పరీక్ష ఇది. మొదటి పేపర్లో 42 ప్రశ్నలుంటే, రెండో దాంట్లో 250 ప్రశ్నలు ఉంటాయి.
- ఇందులో కష్టమైన ఇంగ్లీష్ పదాలకు అర్థాలు, వ్యతిరేక పదాలతో పాటు, బంధుత్వ ప్రశ్నలు, చిక్కులెక్కలు, మెదడు స్థాయిని పరీక్షించే తార్కిక ప్రశ్నలుంటాయి.

నవ్వుల్ నవ్వుల్



ఇద్దరు మేధావుల మాటలు..

మిస్టర్ మేధావి లింగం : ఒరేయ్! నువ్వు గేదె మీద వెళ్తున్నావు కదా. నిన్ను పోలీసులు పట్టుకుంటారు.

మిస్టర్ మేధావి గంగ : ఎందుకురా?

మిస్టర్ మేధావి లింగం : నువ్వు హెల్మెట్ పెట్టుకోలేదు కదా!

మిస్టర్ మేధావి గంగ : ఒరేయ్ ఇది ఫోర్ వీలర్. అందుకే బెల్టు పెట్టుకున్నా చూడు.

మిస్టర్ మేధావి లింగం : !!!!!!!!

చెప్పగలరా?

ఉరిలో ఉన్నా
కానీ గురిలో లేను

మేడలో ఉన్నా
కానీ మేనులో లేను

రాతలో ఉన్నా
కానీ రాయిలో లేను

అయితే ఇంతకీ
నేనెవర్నో
చెప్పగలరా?



రంగులు వేయండి




జవాబులు

(తలకిందులుగా ముద్రించబడింది)

చెప్పగలరా? : ఉడత
జంతర్‌మంతర్ : 1. వినయం 2. కొరత 3. శిబిరం 4. వాకిలి
జంబ్లింగ్ వర్డ్స్ : 1.COLD 2.SOFT 3.RIDE 4.LIKE

దారి కనుక్కోండి




జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. LCOD ▸ ....
2. STOF ▸ ....
3. DERI ▸ ....
4. KELI ▸ ....

బొమ్మ గీయండి



విజయవంతమైన 2వ వారం



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00

స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

సెన్సేషన్ ఇస్మోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00

సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

- ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
- ASIAN GPR MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
- ASIAN CINEMAS ATTAPUR - అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
- ASIAN RADHIKA MOVIEPLEX KAPRA - కాప్రా 10.30,1.25,7.25,10.30
- ASIAN SHIVA GANGA - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
- ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
- ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,6.15
- PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
- PVR CINEMAS INORBIT MALL 10.20,1.30,4.40,7.50,11.00
- PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
- PVR CINEMAS CENTRAL MALL ఎ/సి - 10.20,1.30,7.50,11.00
- PVR CINEMAS FROUM MALL 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
- INOX GVK One Mall 11.15,1.00,4.10,7.25,10.40
- INOX M.P. Mall 10.50,12.55,4.00,7.05,10.10
- BIG Cinemas AMEERPET 10.10,4.00,7.10,10.20
- BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30
- Cinépolis KUKATPALLY 11.10,1.50,4.30,7.15,10.25
- Cinépolis CCPL - MALKAJGIRI 10.10,1.15,4.20,7.25,10.30
- Cinépolis ATTAPUR 10.40,1.40,4.20,7.40,10.30
- TIVOLI SECUNDERABAD ఎ/సి - 1.20,7.00,10.15
- Cine Planet కొంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
- MIRAJ CINEMAS 11.30,2.30,8.00,11.00
- T ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
- BVK MULTIPLEX L.B.NAGAR 11.00,4.30,7.30,10.00
- ASIAN CINEMAS - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
- GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
- - వరంగల్ 12.45,3.55,7.05,10.15
- SVC ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

విజయవంతమైన 2వ వారం



సంధ్య 35 ఎంఎం ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC Cinemas **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00

SVC Cinemas **సంగీత** - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

PRASADS 11.00,2.00,7.45,10.45

PVR Cinemas Inorbit Mall మాదాపూర్ - 1.40,10.40

PVR Cinemas RK Complex బంజారాహిల్స్ - 10.50,4.10

PVR Cinemas Central Mall పంజాగుట్ట ఎ/సి - 1.45,10.30

PVR Cinemas Froum Mall 11.05,4.20,7.30,10.45

INOX GVK ఎ/సి - 1.35,4.25,10.15

INOX కాచిగూడ ఎ/సి - 4.30,10.30

BIG Cinemas Ameerpet అమీర్‌పేట్ - 4.20,10.20

BIG Cinemas Shameerpet శామీర్‌పేట్ - 10.20PM

Cinépolis Kukatpally ఎ/సి - కూకట్‌పల్లి 2.15,7.40

Cinépolis CCPL - Malkajgiri ఎ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40

Cinépolis Attapur అత్తాపూర్ 10.20,4.20,7.15

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 11.15,6.15

శివ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15

షా మల్టీప్లెక్స్ ఎ/సి - హెచ్‌ఎంటి చింతల్ 2.15,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

SVC Cinemas **ఈశ్వర్** - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

Asian SPR Multiplex Kukatpally ఎ/సి - 10.50,4.30,10.20

Asian Cinemas Attapur 10.50,4.30,7.30

Asian Radhika Movieplex Kapra కాప్రా - 10.50,4.25,10.20

Asian Cine Square Uppal 10.40,1.40,7.40,10.30

Cine Planet 10.35,4.25,7.10

Miraj Cinemas ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40

T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00

BVK Multiplex L.B.Nagar 11.00,2.00,10.20

Asian Cinemas హన్మకొండ - 10.40,4.30,10.25

Geetha Asian నిజామాబాద్ - 1.40,4.30,7.40

SVC Cinemas ఎ/సి - కరీంనగర్ 4.30,10.25

S2 Cinemas - వరంగల్ 12.10,3.15,6.25,9.40

గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

SVసినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45

శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00

లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15

వెంకటసాయి 70 ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

విజయవంతమైన 2వ వారం



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00


భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 1.45,8.15
PVR మాదాపూర్ - 11.05,2.10,7.45
PVR బంజారాహిల్స్ - 10.25,4.25
PVR పంజాగుట్ట - 12.00,4.10
PVR 10.35,1.15,7.25,10.15
INOX బంజారాహిల్స్ - 4.25,10.25
INOX కాచిగూడ - 4.30,10.30
BIG Cinemas AMEERPET అమీర్‌పేట్ - 10.20,5.00
BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 2.20,7.50
Cinépolis కూకట్‌పల్లి ఎ/సి - 1.55,7.30
Cinépolis మల్కాజ్‌గిరి - 11.10,5.00,10.55
Cinépolis అత్తాపూర్ ఎ/సి - 1.55,7.30
ASIAN కూకట్‌పల్లి - 1.40,7.40
ASIAN అత్తాపూర్ ఎ/సి - 1.40,7.20
ASIAN RADHIKA కాప్రా ఎ/సి - 4.40,10.40
ASIAN ఉప్పల్ - 10.50,4.30,10.30
Cine Planet కోంపల్లి - 1.25,4.15,10.15
- దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
MULTIPLEX BVK L.B.NAGAR ఎ/సి - 2.00,4.40,7.30
ASIAN హన్మకొండ - 1.40,7.40
GEETHA ASIAN నిజామాబాద్ - 1.30,10.20
కరీంనగర్ - 6.15,9.15
వరంగల్ - 12.40,3.45,9.20

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 2.00,4.50,7.40
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 2.15,9.45
గంగ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
షెహన్ షా 70 ఎ/సి - హెచ్ఎంటి చింతల్ 2.30,9.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
జ్యోతి ఎ/సి - ఐడిఏ బొల్లారం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

ఈనెల 24న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఎ/సి - మాదాపూర్
PVR ఎ/సి - బంజారాహిల్స్
PVR ఎ/సి - పంజాగుట్ట
PVR ఎ/సి - కూకట్‌పల్లి
INOX - బంజారాహిల్స్
INOX ఎ/సి - కాచిగూడ
AMEERPET ఎ/సి - అమీర్‌పేట్
ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
Cinépolis ఎ/సి - అత్తాపూర్
TIVOLI - సికింద్రాబాద్
Cine Planet ఎ/సి - కొంపల్లి
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా - చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతీమ - కరీంనగర్
ఎస్2 - వరంగల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల



PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఎ/సి - మాదాపూర్
PVR ఎ/సి - బంజారాహిల్స్
PVR ఎ/సి - పంజాగుట్ట
PVR ఎ/సి - కూకట్‌పల్లి
INOX - బంజారాహిల్స్
INOX ఎ/సి - కాచిగూడ
AMEERPET ఎ/సి - అమీర్‌పేట్
ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
Cinépolis ఎ/సి - అత్తాపూర్
TIVOLI - సికింద్రాబాద్
Cine Planet ఎ/సి - కొంపల్లి
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా - చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్

మరియు మీ అభిమాన థియేటర్లలో

క్రీడాకారులు దేశానికి గుర్తింపు తేవాలి

- ఎమ్మెల్యే సంజీవరావు
- ప్రారంభమైన జాతీయ జూనియర్ లగోరి క్రీడలు
- బాలుర విభాగంలో ఫైనల్‌కు తెలంగాణ, మహారాష్ట్ర జట్లు
- నేడు జరగనున్న ఫైనల్ పోటీలు

అనంతగిరి : క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచి మన దేశానికి మంచిపేరు తీసుకు వచ్చే విధంగా క్రీడాకారులు కృషి చేయాలని వికారాబాద్ ఎమ్మెల్యే సంజీవరావు అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బ్లాక్ గ్రౌండ్‌లో జూనియర్ జాతీయ లగోరి క్రీడలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో 11 రాష్ట్రాలకు చెందిన 21 జట్లకు చెందిన 264 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లా కేంద్రంలో లగోరి క్రీడలు జరగడం తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని అన్నారు. క్రీడాకారులు దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. క్రీడా పోటీల్లో గెలుపోటములను సమానం భావించాలని, క్రీడాస్ఫూర్తితో క్రీడాకారులు మెలగాలని సూచించారు. నేటి ఓటమి రేపటి గెలుపునకు తొలిమెట్టుగా క్రీడాకారులు భావించాలని ఆయన అన్నారు. లగోరి లాంటి భారతీయ సాంప్రదాయ ఆటలను ప్రోత్సహించడం శుభపరిణామమని ఆయన నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా లగోరి ఫెడరేషన్ అంతర్జాతీయ అధ్యక్షుడు సందీప్ గురవ మాట్లాడుతూ, లగోరి ఆటను 2009లో వెలుగులోకి తీసుకువచ్చి లగోరి ఫెడరేషన్‌ను స్థాపించానని చెప్పారు. లగోరి క్రీడ అతి ప్రాచీనమైనదని, ఈ ఆట మహాభారతంలో కృష్ణుడు ఆడిన ఆట అని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుతం దేశంలో అన్ని రాష్ట్రాలు లగోరి ఫెడరేషన్‌లో సభ్యత్వం తీసుకున్నాయని, 30 దేశాలు లగోరి ఆటను గుర్తించాయని ఆయన చెప్పారు. ఇప్పటికే అయిదు రాష్ట్రాలో లగోరి క్రీడాపోటీలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. 2014లో మన దేశంలో లగోరి ప్రపంచకప్ ను నిర్వహించాయని ఆయన తెలిపారు. తెలంగాణ లగో రి ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నవీన్‌కుమార్ మాట్లాడుతూ, వికారాబాద్‌లో నిర్వహిస్తున్న జాతీయ జూనియ ర్ లగోరి పోటీల్లో 11 రాష్ట్రాల నుంచి 264 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరావు లగోరి ఆట ఆడి జూనియర్ జాతీయ లగోరి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. బాలుర విభాగంలో తలపడిన జట్లలో తమిళనాడు, తెలంగాణ జట్లు సెమీఫైనల్‌కు చేరుకోగా, తెలంగాణ జట్టు విజయం సాధించి ఫైనల్‌కు వెళ్లింది. మరో సెమీ ఫైనల్‌లో మహారాష్ట్ర, హర్యానా జట్లు తలపడ గా మహారాష్ట్ర జట్టు ఫైనల్‌కు చేరుకుంది. ఇదే బాలికల విభాగంలో మహారాష్ట్ర, హర్యానా జట్లు తలపడగా, హర్యానా జట్టు ఫైనల్‌కు చేరుకుంది. మరో సెమీఫైనల్‌లో పాండి చ్చేరి, తమిళనాడు జట్లు తలపడగా, పాండిచ్చేరి జట్టు ఫైనల్‌కు చే రింది. ఆదివారం ఉదయం ఫైనల్ పోటీలు జరగనుం డగా, మధ్యాహ్నం ముగింపు కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాంచంద్రారెడ్డి, ఎంపీడీవో సత్తయ్య, టీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు కృష్ణయ్య, బీజేపీ నేత కె.శివరాజ్, లగోరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రావు, కర్ణాటక కార్యదర్శి బస్వరాజ్, మహారాష్ట్ర కార్యదర్శి భరత్ గురవ్, మధ్యప్రదేశ్ కార్యదర్శి కమల్, ఢిల్లీ కార్యదర్శి మనోజ్‌కుమార్, పాండిచ్చేరి కార్యదర్శి రాజశేఖర్, చత్తీస్‌ఘడ్ కార్యదర్శి చింతామణి చక్రధర్, జార్ఖండ్ కార్యదర్శి రాజశేఖర్, తమిళనాడు కార్యదర్శి కళావతి అయ్యన్నార్, హర్యాన కార్యదర్శి జావీద్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరావు



సాంస్కృతిక ప్రదర్శన


క్రీడాకారుల మార్చ్‌ఫాస్ట్

రైతులు ఉద్యాన పంటలపై దృష్టి సారించాలి

- జాతీయ ఉద్యానవన శాఖ డైరక్టర్ కృష్ణంరాజు

కీసర: రైతులుఉద్యాన పంటలపై దృష్టి సారించి ఆర్థికంగా ఎదగాలని జాతీయ ఉద్యానవన శాఖ బోర్డు డైరక్టర్ కృష్ణంరాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని దొంతి వెంకట్‌రెడ్డి సాగు చేసే పాలీహౌస్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అభ్యునతికి కేంద్రం ప్రభుత్వం వ్యవసాయం,దాని అనుబంధ రంగాలపై ప్రత్యేక దృష్టి కేంద్రికరించిందని ఆయన తెలిపారు. ఇందుల్లో భాగంగానే ఉద్యానవన శాఖ పంటల అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించిందని ఆయన తెలిపారు. దానికిగానూ గత ప్రభుత్వాలు ఉద్యానవన శాఖ పంటలపై వచ్చే సబ్సిడీ కోసం దరఖాస్తూ చేసుకున్న వారిని పూర్తిగా విస్మరించడం జరిగిందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వాలు ఉద్యానవన శాఖ పంటలపై ఆధారపడే రైతుల అభివృద్ధి కోసం ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 350 కోట్ల కాస్త, 850 కోట్లకు పెంచిందని ఆయన గుర్తుచేశారు. ఆదే విధంగా కోత్త వారికి సబ్సిడీని అందించేందుకు జాతీయ ఉద్యానవన శాఖ దరఖాస్తూలను ఆహ్వానించడం జరుగుతుంది. సెప్టెంబర్ 1వ తేది నుంచి 30వ తేది వరకు దరఖాస్తూలను స్వీకరించడం జరుగుతుంది. దళారులు ఎవరు లేకుండా కోల్ట్ స్టోరేజ్, కూరగాయాలు లతో పాటు పలు పంటలకు 35 శాతం సబ్సిడీని రైతులకు దశలావారిగా కేంద్ర ప్రభుత్వం అందజేయడం జరుగుతుంది. అదే విధంగా దక్షిణాభారతంలో ఫ్లోరి కల్చర్‌పై పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయడానికి కేంద్రం ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. అదే విధంగా ఫ్లోరి కల్చర్‌పై (పూలు, గడ్డి సాగు) మార్కెటింగ్‌పై దృష్టి సారించి రైతుల అభివృద్ధి పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అదే విధంగా వడగళ్ల వానకు నష్ట పొయి ఇన్సూరెన్స్ ఉన్న రైతులకు త్వరల్లో బీమా అంద జేయడం జరుగుతుందన్నారు. ప్రకృతి వైపరీత్యాలకు రైతులు నష్టపొకుండా ఉండేందుకు రైతుల సంక్షేమం కోరకు కేంద్రం ప్రభుత్వం ఫసల్ భీమా యోజన పథకం ప్రారంభించిందన్నారు. రైతులు ఆర్థిక నష్టం కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు దొంతి వెంకట్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు


పాలీహౌస్‌లో పూల సాగును పరిశీలిస్తున్న కృష్ణంరాజు

అమరవీరుల చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి

- సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలి
- జేసీ సుందర్ అబ్నార్‌కు బీజేపీ నాయకుల వినతి

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : హైదరాబాద్ సంస్థాన విమోచన దినోత్సవాన్ని (సెప్టెంబర్ 17ను) రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం జేసీ సుందర్ అబ్నార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల జీవితాలతో ముడిపడిన సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవంగా ప్రభుత్వమే నిర్వహించాలని, ఇది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయమని తెలిపారు. సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తెలిపారు. తెలంగాణ అమరవీరుల చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని తెలిపారు. నిజాం నియంతృత్వాన్ని ఎదిరించి తెలంగాణ విముక్తి కోసం అసువులు బాసిన అమర వీరుల స్థలాలను స్ఫూర్తి కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ విమోచన కమిటీ ఛైర్మన్ ఎన్. శ్రీవర్ధన్‌రెడ్డి, కన్వీనర్ స్వామిగౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి శేరి నర్సింగ్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్, మహిళా మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యురాలు సునీతారెడ్డి, నాయకులు రాంచంద్రారెడ్డి, రాజ్యలక్ష్మి, శ్రీధర్, లచ్చిరెడ్డి, మల్లారెడ్డి, కొమురమ్మ, అశోక్‌గౌడ్, సరిత, కల్పన, ఈశ్వర్, తదితరులున్నారు.


జేసీకి వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

'హితం'లో రాశిఖన్నా సందడి

మేడ్చల్ : మేడ్చల్ జిల్లా మేడ్చల్ మండలం గౌడవెల్లి గ్రామ పరిధిలో గల హైదరాబాద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ కళాశాలలో శనివారం సుప్రీం ఫేం హీరోయిన్ రాశిఖన్నా సందడి చేశారు. కళాశాలకు సంబందించిన కాన్వకేషన్, ఫ్రెషర్స్‌డే కార్యక్రమంలో రాశీఖన్నా ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు. హితమ్ కాలేజీలో నాలుగేళ్లు ఇం జనీరింగ్ పూర్తి చేసుకున్న పట్టభద్రుల్ని రాశీఖన్నా అభినందించారు. వారితో రాశిఖన్నా స్వయంగా సెల్ఫీలు దిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను హీరోయిన్ కాపోయివుంటే ఐఏఎస్‌ను అయ్యేదాన్నని తెలిపింది. ఫ్యూచర్స్ ఇంజనీర్స్‌ను కలువడం ఆనందంగా ఉందని తెలిపింది. పలువురు విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాదానాలు తెలిపింది. అనంతరం విద్యార్థులతో కలిసి నృత్యాలు చేసింది. ప్రిన్సిపాల్ ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాశిఖన్నా


విద్యార్థుల కేరింతలు